

వైసీపీకి ఈసీ షాక్

- పుంగనూరు, పలమనేరులలో లైవ్ వెబ్ కాస్టింగ్
- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వీడియో రికార్డింగ్‌తో ఉన్నతాధికారుల పర్యవేక్షణ
- అధికారులు వైసీపీకి సహకరిస్తే ఎన్నికల సంఘం వేటు
- కేంద్ర బలగాలూ అదనం


చిత్తూరు, మే 3 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లో వంద శాతం వెబ్ కాస్టింగ్‌కు ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయం వైసీపీ వర్గాలకు షాక్ ఇచ్చింది. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు, శ్రేణులకు మాత్రం భారీ ఊరట కల్గించింది. పుంగనూరు నియోజకవర్గంలో ప్రతిపక్షాలపై వైసీపీ నాయకుల అరాచకాలు, పోలీసుల వేధింపులు మరే ఇతర నియోజకవర్గంలోనూ ఉండవు. ఎన్నికల కోడ్ వచ్చినా ఇక్కడ వైసీపీ నేతలు లెక్క చేయకుండా ప్రతిపక్షాల మీద దాడులు చేస్తున్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో పుంగనూరు, పలమనేరు నియోజకవర్గాల్లోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

పుంగనూరు నియోజకవర్గంలో 172 ప్రాంతాల్లో 265, పలమనేరు నియోజకవర్గంలో 178 ప్రాంతాల్లో 288 పోలింగ్ కేంద్రాలున్నాయి. పోలింగ్ రోజున ఈ ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ కేంద్రం లోపలా, బయటా వీడియో, ఆడియో రికార్డ్ చేస్తారు. ఎన్నికల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు లైవ్ వీక్షించే అవకాశముంది. ఈ ప్రాంతాల్లో కేంద్ర బలగాలూ అధికంగా మోహరిస్తాయి. వైసీపీ నేతలు ఘర్షణలకు పాల్పడినా, రిగ్గింగ్‌కు ప్రయత్నించినా వెంటనే ఉన్నతాధికారులు అలర్ట్ అవుతారు. మరింత కట్టుదిట్టంగా రీ పోలింగ్ నిర్వహిస్తారు. వైసీపీ నేతలకు సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటారు.

ఇటీవల మంత్రి పెద్దిరెడ్డి సొంతూరు సదుం మండలం ఎర్రాతివారిపల్లె సహా పుంగనూరు మండలం మాగాండ్లపల్లెలో బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్‌పై, ఆయన వర్గీయులపై వైసీపీ నాయకులు దాడులు చేశారు. అలాగే పుంగనూరు పట్టణంలో టీడీపీ కార్యకర్త హేమాద్రిని వైసీపీ శ్రేణులు కిడ్నాప్ చేశారు. ఇవన్నీ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చాక జరిగిన ఘటనలు. అంతకు ముందు కూడా రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి చేయడం, బీసీవై పార్టీ కార్యకర్తను సీఐ చెప్పుతో కొట్టడం, టీడీపీ యాక్టివ్ కార్యకర్తలపై దాడులు చేసి అక్రమ కేసుల్లో ఇరికించడం వంటివి చేశారు.

మూడేళ్ల కిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారు. నియోకవర్గంలోని అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, మున్సిపల్ కౌన్సిలర్ పదవులన్నీ అక్రమంగా ఏకగ్రీవం చేసుకున్నారు. ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారు. పోలీసుల సమక్షంలోనే వారి నామినేషన్ పత్రాలను లాగేసుకుని చించేశారు. ఇలా రాష్ట్రంలో మరే నియోజకవర్గంలోనూ లేనివిధంగా ఏకగ్రీవాలు చేసుకున్నారు.

పుంగనూరు నియోజకవర్గంలో పోలీసులు, అధికారులు జీహుజూర్ అంటూ పనిచేస్తున్నారని, ఈ ఐదేళ్లలో ప్రతిపక్షాలను అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారని, ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా పాటించకుండా కోడ్‌ను అపహాస్యం చేశారని ప్రతిపక్ష నాయకులు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతోపాటు పుంగనూరులో పెద్దిరెడ్డికి తొత్తుగా వ్యవహరిస్తున్న పోలీసులను అక్కడి నుంచి తప్పించి ఎన్నికలు జరిపించాలని మాజీ సీఎం, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పోలీసులను తప్పించే విషయంగా ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



రెక్కలు రాలుతున్న ఫ్యాను

- ఎన్నికలకు ముందు నగరి వైసీపీకి కోలుకోలేని దెబ్బ
- పార్టీకి రాజీనామా చేసిన శ్రీశైలం ఆలయ మాజీ చైర్మన్ తదితరులు
- త్వరలోనే టీడీపీ తీర్థం పుచ్చుకునే అవకాశం?



వైసీపీకి రాజీనామా చేసినట్లు చూపుతున్న పత్రాలతో వైసీపీ నేతలు

పుత్తూరు అర్బన్, మే 3: ఎన్నికలకు ముందు నగరి వైసీపీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. కీలక నాయకులు వరుసపెట్టి పార్టీని వీడుతుండడంతో వైసీపీ పునాదులు కదులుతున్నాయి. ఇటీవల పుత్తూరుకు చెందిన మాజీ ఎంపీపీ డీఎన్ ఏలుమలై మొదలియార్ వైసీపీకి రాంరాం చెప్పి చంద్రబాబు సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం రాత్రి వడమాలపేటకు చెందిన జడ్పీటీసీ మురళీధర రెడ్డిని పట్టుబట్టి మరీ వైసీపీ అభ్యర్థి, మంత్రి రోజా పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం సంచలనం కలిగించే పరిణామం చోటు చేసుకుంది. మాజీ మంత్రి రెడ్డివారి చెంగారెడ్డి అన్న కుమారుడు శ్రీశైలం ఆలయ మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, విజయపురానికి చెందిన వైసీపీ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీపతి రాజు,జడ్పీటీసీ మురళీధర రెడ్డి, నింద్ర మండలానికి చెందిన కొప్పేడు ఎంపీటీసీ రెడ్డివారి భాస్కరరెడ్డి, చవరంబాకం ఎంపీటీసీ టి.విజయ, శ్రీరామాపురం సర్పంచ్ జయమ్మ,ఈఎన్ కండ్రిగ సర్పంచ్ జయచంద్రారెడ్డి, కైపాకం సర్పంచ్ ఏజే ప్రభాకర్, కొప్పేడు సర్పంచ్ సంపూర్ణమ్మ వైసీపీకి గుడ్‌బై చెప్పారు.ఈ నెల 5వ తేదీన తామంతా టీడీపీలో చేరుతున్నట్టు తిరుపతిలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రకటించారు.పైగా వడమాల పేట టోల్ గేట్ వద్ద స్థలాలను రోజా కబ్జా చేయడాన్ని ప్రశ్నించినందుకే తమపై ఆమె కక్ష కట్టారని, సీఎం రిలీఫ్ ఫండ్‌లోనూ బాధితుల నుంచీ రోజా కమీషన్ల రూపంలో దండుకున్నారని ఆరోపించారు. రోజా చేసిన అవినీతి అక్రమాలపై కాణిపాక వినాయకుడి సన్నిధిలో తాము ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చంద్రముఖిలా మారిన రోజాను నగరి నుంచీ ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. దీంతో నగరి నియోజకవర్గంలో వైసీపీకి గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయనే అభిప్రాయాలు పొలిటికల్ సర్కిల్స్‌లో వినిపిస్తున్నాయి.

రోజా వ్యవహారశైలితోనే

ఐదేళ్ల నుంచి మంత్రి రోజా వ్యవహారశైలితో విసుగు చెందిన నాయకులు కీలకమైన ఎన్నికలకు ముందు ఒక్కొక్కరుగా బయటకు వెళుతుండడం అధికార పార్టీలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. ఐదు మండలాలకు చెందిన కీలక నాయకులు మూడు మాసాల నుంచి రోజా అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అధిష్ఠానానికి పలుమార్లు మొరపెట్టుకున్నారు.అయితే వీరి అభిప్రాయాలను తోసిపుచ్చిన వైసీపీ పెద్దలు తిరిగి రోజాకే నగరి టికెట్ ఇవ్వడంతో జీర్ణించుకోలేకపోయారు. దీనికి తోడు వైసీపీ అధిష్ఠానం కూడా అసమ్మతి నాయకులతో సయోధ్య కుదుర్చుకునేందుకు రోజాను ఒప్పించడంలో ఘోరంగా విఫలమైంది. రోజా కుటుంబ దౌర్జన్యాలు ,అవినీతి, బెదిరింపుల నుంచి నియోజకవర్గ ప్రజలను కాపాడుకోవాలనే లక్ష్యంతోనే వైసీపీని వీడుతున్నట్లు శుక్రవారం రాజీనామాలు చేసిన నాయకులు తిరుపతి మీడియా సమావేశంలో ప్రకటించడం విశేషం. తాము రోజా ఓటమికి కీలకం కానున్నామనే పరోక్ష సంకేతాలను వారు స్పష్టంగా ఇచ్చారు.

భాను వ్యూహం ముందు రోజా చిత్తు

నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ వ్యూహం ముందు మంత్రి రోజా విలవిల్లాడుతున్నట్టవుతోంది.అసమ్మతి నాయకులను టీడీపీ వైపు ఆకర్షించడంలో ఆయన సక్సెస్ అయ్యారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ముందస్తు ప్రణాళికతో వ్యవహరిస్తూ వైసీపీని చావు దెబ్బ కొట్టారనే ప్రచారం నియోజకవర్గవ్యాప్తంగా సాగుతోంది.



ఇళ్ల తలుపులు మూసుకుని గ్రామస్థుల నిరసన





ప్రచార రథంపై రోజా

మాకేం మేలు చేశారని వచ్చారు?

రోజా ప్రచారాన్ని అడ్డుకున్న వేమాపురంవాసులు

వడమాలపేట, మే 3 : వైసీపీ ప్రచారాన్ని గ్రామస్థులంతా కలసి అడ్డుకున్న సంఘటన శుక్రవారం రాత్రి వడమాలపేట మండల పరిధిలో జరిగింది.పూడి పంచాయతీ వేమాపురం గ్రామానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా వైసీపీ అభ్యర్థి రోజా వస్తున్నారని తెలపడానికి ముందుగా ప్రచార రథం వచ్చింది. అయితే తమ గ్రామానికి ఆమె ఏమి మేలు చేసిందని ప్రచారానికొస్తుందని గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రచారరథాన్ని గ్రామంలోకి రాకుండా అడ్డుకున్నారు. ఈ విషయం తెలిసి పక్క గ్రామంలో ఉన్న రోజా వేమాపురంలో ప్రచారం నిర్వహించేందుకు పోలీసులు సహాయం తీసుకున్నట్లు సమాచారం. అప్పటికీ గ్రామస్థులు శాంతించకపోవడంతో ప్రచార రథం వెనుదిరిగింది.ఇంత జరిగినా రోజా శుక్రవారం 9.30గంటలకు వేమాపురంలోకి అడుగు పెట్టింది. పోలీసుల సహాయంతో ప్రచార రథం పైకెక్కి ఓట్లను అభ్యర్థించే ప్రయత్నం చేసింది.అయితే అప్పటికే గ్రామస్థులు ఇళ్లలోకి వెళ్లిపోయి తలుపులు మూసేసి నిరసన తెలిపారు.దీంతో రోజా వెనుదిరిగారు.



వైసీపీ నేతలను అడ్డుకుంటున్న వేమాపురంవాసులు

అభివృద్ధి పనులను అడ్డుకుని..

ఏ మొహం పెట్టుకుని వస్తున్నావ్?

సీఎం జగన్‌కు పలమనేరు టీడీపీ అభ్యర్థి అమర్ ప్రశ్న



పలమనేరు, మే3 : గడిచిన ఐదేళ్లలో నియోజకవర్గాన్ని గాలికి వదిలేశారు..కనీసం ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనీ చేపట్టలేదు.. దీనిపైన సమాధానం చెప్పి సీఎం జగన్ పలమనేరుకు వస్తే బాగుంటుందని మాజీ మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం పలమనేరుకు సీఎం రానున్న నేపథ్యంలో శుక్రవారం అమర్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలో తాను మంజూరు చేసి, పూర్తి చేసిన పనులకు వైసీపీ వారు ప్రారంభోత్సవాలు చేసుకున్నారని తెలిపారు. బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం పెద్దపంజాణి మండలం రాయలపేటలో హాస్టల్ మంజూరు చేయిస్తే దాన్ని రద్దు చేయించారని ఆవేదన వ్యక్తం చేశారు. బైరెడ్డిపల్లి మండలం కైగల్ రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేయిస్తే దాన్నీ రద్దు చేయించారన్నారు. పలమనేరులో షాదీమహల్, వి.కోటలో మైనారిటీ విద్యార్థినుల కోసం రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల మంజూరు చేయిస్తే నిలిపేశారని తెలిపారు. వి.కోటలో డిగ్రీ కళాశాల, కోల్డు స్టోరేజి నిర్మాణాన్ని అడ్డుకున్నారని చెప్పారు. పలమనేరు సమీపంలో 33 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే దాన్నీ నిలిపేశారన్నారు. నియోజకవర్గానికి ఇంత నష్టం చేసి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని వస్తున్నారని అమరనాథరెడ్డి ప్రశ్నించారు. ముందు వాటికి సమాధానం చెప్పి సీఎం తన ప్రసంగాన్ని కొనసాగించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్లివే..

చిత్తూరు కలెక్టరేట్, మే 3: సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వినియోగానికి ప్రతి నియోజకవర్గంలోనూ ఒక ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్‌తెలిపారు. 5, 6 తేదీల్లో ఉదయం 9.30నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. పుంగనూరు- బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పుంగనూరు), నగరి-జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల(పుత్తూరు), గంగాధరనెల్లూరు- ఎంపీపీ పాఠశాల(జీడీ నెల్లూరు), చిత్తూరు-పీవీకేఎన్ కళాశాల(గిరింపేట), పూతలపట్టు- జడ్పీ ఉన్నత పాఠశాల(పూతలపట్టు), పలమనేరు-ప్రభుత్వ ఉన్నత పాఠశాల(పలమనేరు), కుప్పం-ప్రభుత్వ డిగ్రీ కళాశాల(కుప్పం)లో ఏదేని గుర్తింపు కార్డు, ఎన్నికల విధులు కేటాయిస్తూ ఇచ్చిన ఉత్తర్వు కాపీ చూపించి ఓటు వేయాలని కోరారు.

ఫైడే

తవణంపల్లె 46 డిగ్రీలు
మండుతున్న ఎండలు
ఆరెంజ్ జోన్‌లో ఐదు మండలాలు



బోసిపోయిన చిత్తూరు గాంధీసర్కిల్

చిత్తూరు కలెక్టరేట్, మే3: జిల్లావ్యాప్తంగా ప్రజలు శుక్రవారం ఎండ తీవ్రతతో ఉడికిపోయారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. దాదాపు అన్ని మండలాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 6 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యాయి. దీంతో వడగాల్పులు ఉధృతమయ్యాయి. రికార్డు స్థాయిలో తవణంపల్లెలో గరిష్ఠంగా 46 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. పెద్దపంజాణి, పులిచెర్ల, పుంగనూరు, శ్రీరంగరాజపురం, తవణంపల్లె మండలాలు ఆరెంజ్ జోన్‌లోకి వెళ్లాయి. శ్రీరంగరాజపురంలో 45.4, పులిచెర్ల 44, యాదమరి 43.6, పుంగనూరు, గుడిపాల 43.3, వెదురుకుప్పం 43.2, కార్వేటినగరం 43.1, చిత్తూరు 42.9, పెద్దపంజాణి 42.7, గంగాధరనెల్లూరు 42.4, పాలసముద్రం 42.3, సోమల 42.3, బంగారుపాళ్యం 42.2, సదుం 42.2, పూతలపట్టు 41.8, చౌడేపల్లి 41.8, నగరి 41.8, రొంపిచెర్ల 41.8, గంగవరం 41.6, ఐరాల 41.4, కుప్పం 41.3, పలమనేరు 40.8, పెనుమూరు 40.8, నింద్ర 40.7, విజయపురంలో 40.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

వడదెబ్బకు ఒకరి మృతి



దేవాశీర్వాదం

విజయపురం, మే 3: మండలంలోని మాధవరం హరిజనవాడకు చెందిన దేవాశీర్వాదం (59) శుక్రవారం వడదెబ్బతో మృతి చెందాడు. మధ్యాహ్నం పొలానికి వెళ్లి తిరిగి వస్తుండగా దారిలో సొమ్మసిల్లి పడిపోయాడు. పశువుల కాపరులు గుర్తించే సరికే ఆయన మృతి చెందాడు.

వరసిద్ధుడి సేవలో కర్ణాటక న్యాయమూర్తి



న్యాయమూర్తికి జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి

ఐరాల(కాణిపాకం), మే3: కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉమేష్ శుక్రవారం కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆశీర్వదించి, శేష వస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు రమేష్, విఘ్నేష్ పాల్గొన్నారు.

ఎన్నికల సమాచారం అప్‌డేట్ ఇవ్వాలి

చిత్తూరు కలెక్టరేట్, మే 3: ఎన్నికల నిర్వహణలో పీవో, ఏపీవోల పాత్ర కీలకమని, పోలింగ్ రోజు పూర్తి వివరాలను మానిటరింగ్ సిస్టం ద్వారా ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు పంపాలని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో, జేసీ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో పీవో, ఏపీవో, సెక్టోరియల్, రూట్ ఆఫీసర్లతో రెండు రోజుల శిక్షణా కార్యక్రమాలను జేసీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈవీఎంలకు సంబంధించి బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల కనెక్షన్‌పై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, రెండు గంటలకొకసారి పోలింగ్ శాతాన్ని పీవీఎం యాప్ ద్వారా పంపించాలని అన్నారు. ఏఆర్వోలు అరుణ, శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.

మామిడి కేజీ రూ.7

బంగారుపాళ్యం, మే 3: మండలంలో గురువారం సాయంత్రం గాలివానకు మామిడి కాయలు నేలరాలాయి. వీటిని మార్కెట్‌కు తరలిస్తే కేజీ రూ.7 పలికింది. ఈ ఏడాది పంట 20శాతం కూడా లేదని, ఉన్న ఒకట్రెండు కాయలు కూడా రాలిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మందుల పిచికారీ ఖర్చులు కూడా రావని వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ఈసీ ఆదేశాలు బేఖాతర్



సచివాలయానికి వైసీపీ రంగు

గుడిపాల, మే 3: ఎన్నికల కోడ్ వచ్చి నెల రోజులవుతున్నా కొన్నిచోట్ల వైసీపీ రంగులు దర్శనమిస్తూనే ఉన్నాయి. మండలంలోని శ్రీరంగంపల్లి మినరల్ వాటర్‌ప్లాంట్ డోర్‌కు, గుడిపాల పంచాయతీ, సచివాలయ కార్యాలయాల భవనాలకు రంగులు కనిపిస్తున్నాయి. తక్షణమే తొలగించకపోతే ఈసీకి ఫిర్యాదు చేస్తామని టీడీపీ మండలప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ తెలిపారు.

వైసీపీ ప్రచారంలో ఆర్టీసీ ఉద్యోగి

ఎన్నికల అధికారికి టీడీపీ ఫిర్యాదు



ఏవో కుప్పస్వామికి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ నేతలు

పలమనేరు, మే3 : పలమనేరులో శుక్రవారం వైసీపీ ప్రచార కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగి పాల్గొనడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో కార్యాలయ ఏవోకు ఫిర్యాదు చేశారు. పలమనేరు మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఎస్.షర్మిల భర్త ఎస్.అప్సర్‌బాషా అలియాస్ మున్నా ఆర్టీసీ కుప్పం డిపోలో డ్రైవర్(స్టాఫ్‌నం. 555958)గా పనిచేస్తున్నారు. విధులకు సెలవుపెట్టి వైసీపీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడని టీడీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈతకెళ్లి బాలుడి మృతి



మృతి చెందిన జగదీష్

చౌడేపల్లె, మే 3 : ఈతకెళ్లి బావిలో పడి బాలుడు మృతి చెందిన ఘటన చౌడేపల్లె మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. మదనపల్లెకు చెందిన రాజ కుమారుడు జగదీష్(15) సెలవులు కావడంతో మండలంలోని కాటిపేరి ఎస్సీ కాలనీకి చెందిన బంధువు కృష్ణప్ప ఇంటికి వచ్చాడు. మిత్రులతో కలసి ఈత కొట్టేందుకు సమీపంలోని బావి వద్దకెళ్లాడు. ఈత కొడుతుండగా బురదలో ఇరుక్కుపోయాడు. జగదీష్ కనిపించకపోవడంతో గ్రామస్తులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో రెస్క్యూ ఆపరేషన్ చేసి, మృతదేహాన్ని వెలికితీసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బోయకొండలో రాహుకాల పూజలు

చౌడేపల్లె, మే3: బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాలపూజలో పాల్గొని తీర్థప్రసాదాలుఅందుకున్నారు.

వైసీపీకి వలంటీర్ల ప్రచారం



ప్రచారంలో వలంటీర్లు మోనీషా, తేజ, రేవతి, నరేష్

నగరి, మే 3: పట్టణ పరిధిలో వలంటీర్లు వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం సాయంత్రం రామ్‌నగర్ కాలనీలో వలంటీర్లు మోనీషా, తేజ, రేవతి, నరేష్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి ఎలాంటి సంక్షేమ పథకాలు వచ్చాయో వివరిస్తున్నారు. టీడీపీ వస్తే ఈ పథకాలన్నీ రద్దు చేస్తుందని, వలంటీర్లను తొలగిస్తుందని చెబుతున్నారు. ఎన్నికల కమిషన్ ఎన్ని హెచ్చరికలు జారీ చేసినా వలంటీర్లు ప్రచారం చేస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

మీ ఇష్టం వచ్చినట్టు రాస్తే సమాచారం ఇవ్వం

విలేకర్లకు పుంగనూరు సీఐ రాఘవరెడ్డి హెచ్చరిక

పుంగనూరు, మే 3: ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తే పోలీసుస్టేషన్ నుంచి ఎలాంటి సమాచారమూ ఇవ్వబోమని పుంగనూరు సీఐ బి.రాఘవరెడ్డి పాత్రికేయులను హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. పోలీసు కేసులకు సంబంధించి అర్ధరాత్రి వివరాలు ఇవ్వడం వల్ల తమకు ఇబ్బందిగా ఉందని పాత్రికేయులు ఆయన దృష్టికి తీసుకురాగా, ఇకపై తానుగానీ, ఎస్‌ఐలు గానీ చెబితేనే వార్తలు రాయాలన్నారు. పోలీసుస్టేషన్ నుంచి హోంగార్డులు, కానిస్టేబుళ్ల నుంచి సమాచారం తీసుకుని ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. 'స్టేషన్‌లో ఇక నుంచి మీకు ఎలాంటి సమాచారం ఇవ్వరాదని సిబ్బందిని ఆదేశించాను' అని ప్రకటించారు.

భారీగా మద్యం పట్టివేత

వైసీపీ నాయకులే నిల్వ చేస్తున్నారన్న టీడీపీ



పట్టుబడిన మద్యం కేసులు



పాకాల, మే 3: పుదుచ్చేరి నుంచి భారీగా మద్యాన్ని తీసుకొచ్చి ఇటుక బట్టీ గోడౌన్‌లో నిల్వ చేస్తుండగా సెబ్ అధికారులు పట్టుకున్నారు. మినీ లారీలో మద్యాన్ని తీసుకొచ్చి శుక్రవారం రాత్రి పాకాల మండలం పంటపల్లె సమీపంలోని ఇటుక బట్టీ వద్ద షెడ్‌లో నిల్వ చేస్తుండగా గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. సెబ్ అధికారులతో కలిసి వాహనంతోపాటు మద్యం కేసులు స్వాధీనం చేసుకుని, కొందరిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ మద్యం 200కేసులకుపైగా ఉండొచ్చని సమాచారం. సంఘటనా స్థలానికి టీడీపీ నాయకులు, కార్యకర్తలు చేరుకుని మరిన్ని ప్రాంతాలకు మద్యాన్ని తరలించి ఉండవచ్చన్న అనుమానం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న ఉద్దేశంతోనే వైసీపీ నేతలు మద్యాన్ని భారీగా నిల్వ చేసుకుంటున్నారని ఆరోపించారు.





నీటితో నిండిన క్యాబేజి, టమోటా, బంతిపూల తోటలు

పది మండలాల్లో వర్షం





మృతి చెందిన ఆవు

చిత్తూరు కలెక్టరేట్, మే 3: జిల్లావ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో పది మండలాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షం కురిసింది. పూతలపట్టులో 44.6, బంగారుపాళ్యం 40.4, రామకుప్పం 24.8, పలమనేరు 18.8, గుడుపల్లె 13.4, గంగవరం 2.2, శాంతిపురం 2.4, చిత్తూరు 2.0, పెద్ద పంజాణి 1.0, పెనుమూరులలో 0.6 మి.మీ వర్షపాతం నమోదైంది.

పిడుగుపాటుకు ఆవు మృతి

ఐరాల: పిడుగుపాటుకు పాడి ఆవు మృతి చెందిన ఘటన మండలంలోని పేరయ్యగారిపల్లెలో శుక్రవారం చోటుచేసుకుంది. వర్షం పడేలా ఉండటంతో గ్రామానికి చెందిన పార్థసారథినాయుడు తన పాడి ఆవును ఇంటికి సమీపంలో కట్టేశారు. ఈ క్రమంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం మొదలవడం, పిడుగుపడడం, ఆవు మృతి చెందడం క్షణాల్లో జరిగిపోయాయి. ఆవు రూ.70 వేలు చేస్తుందని బాధితుడు తెలిపారు.

వి.కోటలో గాలివాన

వడగండ్ల తాకిడికి నేలరాలిన మామిడి

ఈదురుగాలులతో కుప్పకూలిన అరటితోట

నీటితో నిండిన టమోటా, క్యాబేజి, బంతిపూల తోటలు

విరిగిన విద్యుత్ స్తంభాలు - సరఫరాకు అంతరాయం



రహమత్ నగర్ వద్ద పక్కకు వాలిన విద్యుత్ స్తంభం

వి.కోట, మే 3: మండలంలో శుక్రవారం కురిసిన గాలివానకు అపారనష్టం వాటిల్లింది. మధ్యాహ్నం చిరుజల్లులతో మొదలైన వర్షానికి ఈదురుగాలులు తోడవ్వడంతో అరటి, మామిడి తోటలకు నష్టం ఏర్పడింది. దాసార్లపల్లె, రహమత్‌నగర్ ప్రాంతాల్లో గాలుల తాకిడికి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. గంటల తరబడి సరఫరాకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్లు పడడంతో ఇళ్ల పైకప్పులు దెబ్బతిన్నాయి. రెండు గంటలపాటు ఉధృతంగా వర్షం కురవడంతో కుమ్మరకుంట ప్రాంతం జలమయమైంది. టమోటా, క్యాబేజీ, బంతిపూల తోటల్లో నీరు నిలిచింది. పొలంగట్లు తెగిరోడ్డు మీదకు వర్షపు నీరు భారీగా చేరుకుంది. జంగంగురువేపల్లె, ఎర్రినాగేపల్లె, ఎన్.కొత్తూరు, యర్నపల్లె గ్రామాల వద్ద ఏపుగా పెరిగిన అరటి తోటలు సగానికిపైగా నేలమట్టమయ్యాయి. జంగంగురువేపల్లెలో మరో పదిహేను రోజుల్లో గెలలను కోయాల్సిన దశలో అరటి చెట్లు నేలపాలు కావడంతో బాధిత రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. కె.పాతూరుకు చెందిన సతీష్ మామిడి తోటలో గాలుల తాకిడికి మామిడి కాయలు నేలరాలాయి. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. నెల రోజులుగా ఎండవేడిమితో అల్లాడుతున్న జనానికి ఈ వర్షం కాస్త ఊరటనిచ్చింది.



జంగంగురువేపల్లె సమీపంలో విరిగిన అరటితోట

సదుం కేసుల్లో బాధితులపైనే కేసులు

పెద్దిరెడ్డికి మద్దతుదారుడిగా డీఐజీ అమ్మిరెడ్డి

పుంగనూరు సీఐ, సదుం ఎస్‌ఐలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు - బీసీవైపీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్



పుంగనూరు, మే 3: గత నెల 29వ తేదీ సదుం, ఎర్రాతివారిపల్లెలో మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు విధ్వంసం సృష్టించి, తమ పార్టీ కార్యకర్తలపై దాడి చేశారని, పోలీసులు వారిని విడిచిపెట్టి బాధితులైన కేసులు పెట్టారని, దీనిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని బీసీవై పార్టీ అధ్యక్షుడు బి.రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ఆయన మీడియాకు పంపిన వీడియోలో మాట్లాడుతూ పుంగనూరు అభ్యర్థిగా తాను నామినేషన్ వేసినప్పటి నుంచి పెద్దిరెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. కుట్రలు, కుతంత్రాలతో ప్రచారం తొలిరోజు నుంచే వాహనాలు ధ్వంసం చేయించారని ఆరోపించారు. మంత్రికి ఎన్నికల్లో లబ్ధి చేకూరేలా అనంతపురం డీఐజీ అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో తప్పుడు కేసులు పెట్టించి తమను వేధిస్తున్నారని దుయ్యబట్టారు. పుంగనూరు మండలం మాగాండ్లపల్లెలో వైసీపీ వారు బీసీవై పార్టీ శ్రేణులపై దాడి చేయగా సీఐ రాఘవరెడ్డి మాత్రం బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టారన్నారు. సదుంలో వైసీపీ నాయకులు విధ్వంసానికి పాల్పడినా ఎస్‌ఐ మారుతి ప్రేక్షకపాత్ర పోషించారని ఆరోపించారు. డీఐజీ అమ్మిరెడ్డి, సీఐ రాఘవరెడ్డి, ఎస్‌ఐ మారుతిలపై కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘానికి, పోలీస్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు.

97 శాతం పింఛన్ల పంపిణీ

చిత్తూరు (సెంట్రల్), మే 3 : పింఛన్ల పంపిణీలో భాగంగా మూడో రోజైన శుక్రవారం నాటికి 97.22 శాతం డీబీటీ విధానంలో లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశారు. జిల్లాలోని 2,72,867 మందికి గాను 2,65,268 మంది బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ మొత్తాలను తీసుకునేందుకు అవ్వాతాతలు బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోంది.

జనావాసంలోకి దుప్పి



శ్రీరంగరాజపురం, మే 3: మండలంలోని ఎగువకమ్మకండ్రిగ గ్రామ సమీపంలో అడవికి నిప్పు పెట్టడంతో ఆహారం, నీళ్ల కోసం దుప్పి గ్రామంలోకి వచ్చింది. గ్రామస్తులు దాన్ని కట్టేసి, సర్పంచ్ కుమారి సహాయంతో అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అధికారులు వచ్చి దాన్ని స్వాధీనం చేసుకుని, అడవిలో వదిలిపెట్టారు.

ఆర్మీ జవాన్ ఆత్మహత్య



మృతిచెందిన సురేష్

గంగవరం, మే 03 : ఆర్మీజవాన్ ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో శుక్రవారం వెలుగుచూసింది. పోలీసుల కథనం మేరకు... బంగారుపాళ్యం మండలం పామినివాండ్లపల్లెకు చెందిన సురేష్(32) మణిపూర్‌లో ఆర్మీ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. బంధువుల పెళ్లి ఉండడంతో సెలవు పెట్టి ఏప్రిల్ 22వ తేదీ స్వగ్రామానికి చేరుకున్నాడు. మే ఒకటో తేదీన తిరుగు ప్రయాణమయ్యాడు. గంగవరం సమీపంలోని గుండుబావి ఎదురుగా ఉన్న లాడ్జీకి చేరుకున్నాడు. సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. కుటుంబ సభ్యులు, ఆర్మీ అధికారులు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆర్మీ అధికారులు సురేష్ కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి, ఆయన డ్యూటీకి రాలేదని చెప్పారు. దీంతో కుటుంబ సభ్యులు బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శుక్రవారం లాడ్జి సిబ్బందికి అనుమానం వచ్చి కిటికిలో నుంచి చూడగా, సురేష్ ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. వెంటనే గంగవరం పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గంగవరం అర్బన్ సీఐ చిన్నగోవిందు తెలిపారు.

వైసీపీ నియంతృత్వ పాలనకు స్వస్తి పలుకుదాం

- చిత్తూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల



సమావేశంలో మాట్లాడుతున్న దగ్గుమళ్ల ప్రసాదరావు, గురజాల జగన్మోహన్

చిత్తూరు సిటీ, మే 3: వైసీపీ నియంతృత్వ పాలనకు స్వస్తిపలికే సమయం ఆసన్నమైందని చిత్తూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. శుక్రవారం నగరంలోని 17, 18, 19, 25 డివిజన్లలో ప్రజాగళం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న రాక్షసుడు సీఎం జగన్ రెడ్డి అన్నారు. భూకబ్జాలు, అక్రమ దందాలు, ఎర్రచందనం స్మగ్లర్లు, దళితుల హత్యలు, మహిళలపై దాడులు చేయించే నేతలకే వైసీపీ ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో సుపరిపాలన అందించి అభివృద్ధి, సంక్షేమ రంగాలను పరుగులు తీయించే సత్తా ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడన్నారు. ప్రజలందరూ ఆలోచించి రాక్షసుడు కావాలో.. శ్రామికుడు కావాలో నిర్ణయించుకోవాలని కోరారు. టీడీపీ అధికారంలోకి రాగానే నగరంలోని ప్రధాన సమస్యలైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి, సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ కటారి హేమలత, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గురజాల సందీప్, పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, నేతలు ఎల్‌బీఐ లోకేష్ రెడ్డి, వరలక్ష్మి, కంద, గోపి, చలపతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ప్రజలు

ప్రతి బిడ్డను చదివించే బాధ్యత తనదన్నారు. ఒక తల్లికి ఎంతమంది బిడ్డలుంటే అంతమందికి ఏటా రూ.15 వేలు చొప్పున ఇస్తానన్నారు. విపక్ష నేతగా ఇలా మాటలు చెప్పి 2019 ఎన్నికల్లో ఓట్లు వేయించుకున్నారు. అధికారంలోకి వచ్చాక మాట తప్పారు. రూ.15 వేలను కాస్త రూ.13 వేలు చేశారు. ఒక బిడ్డకే అమ్మఒడిని పరిమితం చేశారు. ఆంక్షల పేరిట మరికొంత మందిని అనర్హులను చేశారు. ఇలా ఐదేళ్లలో 80 వేల మందికి అమ్మఒడిని దూరం చేశారు.

- చిత్తూరు (సెంట్రల్)



అమ్మో జగనా..!

నొక్కింది ఉత్తుత్తి బటనే

మాట తప్పిన సీఎం

- అమ్మ ఒడికి 80 వేల మంది దూరం
- ఏటా ఆంక్షలతో కోతలు
- టీడీపీ అధికారంలోకి రాగానే ప్రతి విద్యార్థికి అమ్మకు వందనం

'నేను సీఎం కాగానే 2019-20 విద్యా సంవత్సరంలోనే అమ్మ ఒడి ఇచ్చా. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా' అంటూ చిత్తూరులో 2020 జనవరిలో అమ్మఒడి పథకాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. ఈ పథకం కోసం తొలి ఏడాది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2,42,672 మందిని లబ్ధిదారులుగా గుర్తించారు. ఈ సంఖ్య 2022-23 నాటికి (నాలుగేళ్లలో..) 1,62,477 మందికి చేరింది. అంటే 80,195 మంది అమ్మఒడికి దూరమయ్యారు. చివరి సంవత్సరానికి ఈ పథకానికి డబ్బులు ఇవ్వలేదు.

- తొలి ఏడాది 2,81,424 మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో చదువుతుండగా, వీరికి 2,42,672 మంది తల్లులు ఉన్నట్లు గుర్తించారు. చివరకు 1,49,727 తల్లుల బ్యాంకు ఖాతాల్లో మాత్రమే తొలి ఏడాది రూ.15 వేలు చొప్పున నగదు జమచేశారు. తొలి ఏడాదే 92,945 మంది తల్లులలకు డబ్బులు రాలేదు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు.. అప్పట్లో విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారులను ప్రశ్నిస్తే వీరంతా ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించినట్లు తెలిపారు.
- 2020-21లో 2,67,639 విద్యార్థులకు సంబంధించి 2,30,672 తల్లులను గుర్తించగా, చివరకు 1,43,643 మంది తల్లుల ఖాతాల్లో నగదు జమచేశారు. ఈ ఏడాదిలో అమ్మఒడికి దూరమైన వారిలో 87,029 మంది. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేసే వారితో పాటు బ్యాంకు ఖాతాలు సరిగ్గా లేని వారున్నారని అధికారులు సమాధానం ఇచ్చారు.
- 2021-22లో 2,74,088 మంది విద్యార్థులకు 1,65,382 మంది తల్లులను అమ్మఒడికి అర్హులుగా గుర్తించారు. వీరిలోనూ 1,53,345 మంది తల్లుల బ్యాంకు ఖాతాల్లో మాత్రమే నగదు జమచేశారు. ఆ ఏడాదిలో 12,037 ఖాతాల్లో డబ్బులు పడలేదు.
- 2022-23లో 2,44,706 మంది విద్యార్థులకు 1,62,477 మంది తల్లులను గుర్తించగా, 1,52,542 మంది బ్యాంకు ఖాతాల్లో నగదు జమైంది. 9935 మంది తల్లుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదు.

సంవత్సరం	విద్యార్థులు	అర్హులైన తల్లులు	నగదు జమైన వారిసంఖ్య
2019-20	2,81,424	2,42,672	1,49,727
2020-21	2,67,639	2,30,672	1,43,643
2021-22	2,74,088	1,65,382	1,53,345
2022-23	2,44,706	1,62,477	1,52,542

చివరి రెండేళ్లలో..

ఇలా, చివరి రెండేళ్లలో 21,972 మందికి అమ్మ ఒడి డబ్బులు రాలేదు. దీనిపై వారు విద్యార్థుల తల్లిదండ్రులు.. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని అడిగితే.. బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ లేదని, మీరు పోస్టాఫీసుల్లో ఖాతాలు తెరచుకోమని సలహా ఇచ్చారు. బ్యాంకుల్లోని తమ ఖాతాలకు ఆధార్ లింక్ చేయాలని లబ్ధిదారులు బ్యాంకు సిబ్బందిని కోరగా.. అన్నీ సరిగ్గా ఉన్నాయని వారు జవాబిచ్చారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వివిధ కారణాలతో తమను ఉద్దేశపూర్వకంగానే అమ్మఒడి పథకానికి దూరం చేశారని భావించిన లబ్ధిదారులు పోస్టాఫీసుల్లో కొత్త బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు ఆసక్తి చూపలేదు. ఇలా జగన్ ప్రభుత్వం ఏటా దశలవారీగా వేలాది మంది లబ్ధిదారులకు అమ్మఒడిని దూరం చేసింది.

నిబంధనల పేరిట కోతలు...

అమ్మఒడికి జగన్ ఆంక్షలు పెట్టారు. తొలుత ఒక బిడ్డకే పథకాన్ని పరిమితం చేశారు. ఆ తర్వాత చాలా మంది ఆధార్‌కార్డు ఈకేవైసీ చేయకపోవడం, విద్యార్థుల హాజరు శాతాన్ని తెరపైకి తెచ్చారు. అనంతరం ఇంట్లో విద్యుత్ వినియోగం 300 యూనిట్లు మించరాదన్నారు. సాగుభూమి, ఇతర కారణాలతో వేలాది మందిని అనర్హులుగా చేర్చారు. కొన్ని పాఠశాలల్లో అర్హులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆధార్ కార్డు సక్రమంగా లేదంటూ బ్యాంకుల్లో నగదు జమ చేయలేదు. పైగా జనవరిలో ఇచ్చే అమ్మఒడి జూన్ నెలకు మారడంతో ఒక విద్యాసంవత్సరం మిస్ అయింది. ఇక, పర్యవేక్షణ విద్యాశాఖ, సమగ్రశిక్ష అధికారుల నుంచి గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, వలంటీర్ల చేతికి వెళ్లింది.


రూ.15 వేల నుంచి రూ.13 వేలకు

అమ్మఒడి పథకం కింద ప్రతి విద్యార్థికి వారి తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.15 వేలు జమచేస్తానని జగన్ చెప్పారు. తొలి ఏడాది జనవరిలో రూ.15 వేలు జమచేశారు. ఆ తర్వాత పాఠశాల మరుగుదొడ్డి నిర్వహణ పేరుతో ప్రతి తల్లి రూ.వెయ్యి ఇవ్వాలని చెప్పారు. కొందరు మాత్రమే ఇచ్చారు. దీంతో 2021-22 నుంచి ప్రభుత్వమే రూ.వెయ్యి మినహాయించి రూ.14 వేలనే ఖాతాల్లో జమచేసింది. ఆ తర్వాత మరో రూ.వెయ్యి కోతపెట్టి రూ.రూ.13 వేలే ఇస్తోంది.

టీడీపీ వస్తే అందరికీ 'తల్లికి వందనం'

2024లో టీడీపీ అధికారంలోకి రాగానే.. ఒకే ఇంట్లో ఎంత మంది బిడ్డలు బడికి వెళతారో వారందరికీ 'తల్లికి వందనం' పేరుతో ఏటా రూ.15 వేలు తల్లుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తానని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు చెప్పారు. ఈ మేరకు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు. దీంతో 'అమ్మఒడి'కి దూరమైన 80,195 మందికీ 'తల్లి వందనం' లభించనుంది.

- రెండు నెలలైనా తల్లుల ఖాతాల్లో జమకాని 'విద్యాదీవెన' డబ్బులు
- విద్యార్థులపై కళాశాల యాజమాన్యం ఒత్తిడి
- అప్పుచేసి ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు



పేద బిడ్డల ఉన్నత చదువుకు నేను బటన్ నొక్కుతున్నా, ఇక్కడ్నుంచి నే....రుగా పిల్లలు, తల్లుల జాయింట్ అకౌంట్‌కే డబ్బులు చేరతాయి.

- కృష్ణాజిల్లా పామర్రులో మార్చి ఒకటో తేదీన బటన్ నొక్కి విద్యాదీవెన నిధులను విడుదల చేసిన సందర్భంగా సీఎం జగన్ చేసిన ప్రకటన ఇది. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సమక్షంలో ఈ మాట చెప్పారు.

వాస్తవం: రెండు నెలలు దాటినా రూపాయి కూడా జమకాలేదు. పామర్రు నుంచి నే...రుగా డబ్బులు రావడానికి మధ్యలో ఆటంకాలేమైనా ఉన్నాయా అంటూ విద్యార్థుల తల్లులు మండిపడుతున్నారు.

డిసెంబరులో బటను నొక్కినా: మార్చి నెలే కాదు.. భీమవరంలో గతేడాది డిసెంబరులో నొక్కిన బటనుకూ మూడో వంతు మందికి ఇంకా డబ్బులు జమకాలేదు. అయినా, తాను పేద బిడ్డల పెద్ద చదువులకు కృషి చేస్తున్నానని, ఈ క్రమంలో విపక్షాలతో యుద్ధం చేయాల్సి వస్తోందంటూ ఆ సభల్లో చెప్పడం సీఎం జగన్‌కే చెల్లింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు టీడీపీ హయాంలో ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు.. ప్రస్తుత ప్రభుత్వం 'జగనన్న విద్యాదీవెన' అని పేరు మార్చింది. ఇంటర్ వరకు అమ్మఒడి పథకంలో చేర్చడంతో ఆపై డిగ్రీ, పీజీ, డిప్లొమా ఇతర కోర్సులు చదువుకున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన పథకాన్ని అందిస్తున్నారు. ప్రతి త్రైమాసానికి ఒకసారి సభలు పెట్టి సీఎం జగన్ బటన్ నొక్కుతున్నారు. ప్రతిసారి ఈ పథకం కోసం ప్రభుత్వ నిధులతో ప్రకటనలు ఇస్తున్నారు. ఆ సభల్లో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు. కానీ, విద్యా, వసతి దీవెన డబ్బులు మాత్రం తల్లుల ఖాతాల్లో సకాలంలో జమ కావడంలేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 324 కళాశాలల్లో సుమారు 40వేల మంది ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. వీరి కోసం డిసెంబరు 28వ తేదీన సీఎం జగన్ భీమవరం సభలో బటన్ నొక్కారు. ఆ బటన్ సరిగా పనిచేయలేదేమో కానీ.. ఉమ్మడి జిల్లాకు రూ.31.54 కోట్లకుగాను రూ.20.54 కోట్లే తల్లుల ఖాతాల్లో జమయ్యాయి. నాలుగు నెలలు దాటినా రూ.11 కోట్లు ఇంకా జమ కాలేదు. అలాగే, మార్చి ఒకటిన నొక్కింది 'ఉత్తుత్తి బటన్'లాగా ఉంది. ఎందుకంటే ఆ త్రైమాసానికి సంబంధించి ఇంకా రూ.29.4 కోట్లు జమ కానే లేదు. ఇప్పుడు ఎన్నికలు కూడా వచ్చేశాయి. ఇప్పట్లో ఈ నిధులు జమయ్యే పరిస్థితులు కనిపించడం లేదు.

ఆందోళనలో విద్యార్థులు

ఏడాదికి నాలుగుసార్లు విద్యాదీవెన కింద డబ్బులను విడుదల చేస్తారు. గతేడాదికి సంబంధించి ఒక్క విడత ఫీజు మాత్రమే అందింది. అదీ చాలా మందికి రాలేదు. మిగిలిన మూడు విడదల ఫీజులు రావాల్సి ఉంది. ఫీజుల విడుదల విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుండటంతో ఈ విద్యా సంవత్సరం కూడా దాదాపు ముగింపు దశకు చేరుకుంది. ఎన్నికల హడావుడిలో అందరూ ఉన్న దృష్ట్యా విద్యాదీవెన వస్తుందా.. రాదా అన్న అనుమానం విద్యార్థుల్లో నెలకొంది.

టీడీపీ హయాంలో కళాశాలల ఖాతాలకే

గత టీడీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను నేరుగా కళాశాలలకే విడుదల చేసేవారు. దీనికోసం ప్రతిసారి రూ.కోట్లు ఖర్చుచేసి మీటింగులు పెట్టడం.. పేజీల కొద్దీ ప్రకటనలు ఇచ్చేవారు కాదు. ఒకవేళ ప్రభుత్వం నిధులు విడుదల చేయడం ఆలస్యమైనా సంబంధిత శాఖల అధికారులే నేరుగా కళాశాల నిర్వాహకులతో సమావేశాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూసేవారు. ఫీజులు కట్టాలని ఒత్తిడి చేసే కళాశాలలకు ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీశాఖల అధికారులే ఫీజులకు ప్రభుత్వం బాధ్యత వహిస్తుందని హామీ పత్రాన్ని ఇచ్చేవారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నిధులు జమ చేస్తోంది. ఇప్పుడిలా డబ్బులు జమ కాకపోవడంతో సకాలంలో కళాశాలలకు కట్టలేని పరిస్థితి. దీంతో కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయి. చదువు పూర్తయిన వారికి పెండింగ్ ఫీజులను చెల్లిస్తేనే సర్టిఫికెట్లను ఇస్తామని స్పష్టం చేస్తున్నాయి. కళాశాలల్లో చదువుతున్న వారికి ఫీజులు కడితేనే తరగతులకు అనుమతిస్తామంటున్నాయి. ఆర్థిక స్థోమత కలిగిన వారు ముందుగానే ఫీజులను కడుతుండగా పేదలు వడ్డీకి అప్పులు చేసి ఫీజు కడుతున్నారు.

దీనికేమీ అడ్డంకులు లేవు కదా

కేంద్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు చేసి వలంటీర్లను పక్కన పెట్టించింది. అందువల్ల సకాలంలో అవ్వా తాతలకు పింఛన్లను ఇవ్వలేకపోయామంటూ అధికార పార్టీ నేతలు ఏప్రిల్‌లో ప్రచారం చేశారు. సచివాలయ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేయించే ప్రత్యామ్నాయం ఉన్నప్పటికీ వృద్ధులను ఇబ్బంది పెట్టారు. మరి, విద్యాదీవెన నిధులకు వలంటీర్ల అవసరం లేదు కదా.నే...రుగా తల్లులు, పిల్లల జాయింట్ అకౌంట్‌లో ఆ డబ్బులు ఎందుకు జమ చేయలేదనే దానికి అధికార పార్టీ నేతల నుంచి సమాధానం లేదు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను నమ్మి.. అప్పులపాలై..!

ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తుందని నమ్మి నిరుపేదలైన తల్లిదండ్రులు తమ పిల్లలను పెద్ద చదువులకు చేర్పించారు. తీరా ప్రభుత్వం సకాలంలో డబ్బులు ఇవ్వకపోవడంతో అప్పులపాలయ్యారు. ● చిత్తూరులోని చాకలవీధికి చెందిన తరుణ్ నగరంలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. అతడి తండ్రి డ్రైవరు. కాలేజీ నిర్వాహకులు ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేశారు. విద్యాదీవెన పథకం కింద డబ్బులు జమ కాలేదని చెప్పినా వారు వినిపించుకోలేదు. దాంతో అప్పులు చేసి కాలేజీ ఫీజులు చెల్లించారు. కుటుంబం గడవటమే కష్టంగా ఉన్న తమకు.. ఈ అప్పు భారంగా మారిందని తరుణ్ తండ్రి వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.

● యాదమరికి చెందిన సంజయ్ తిరుపతిలో పాలిటెక్నిక్ చదువుతున్నాడు. గతేడాది ఫీజునే ప్రభుత్వం చెల్లించలేదు. కాలేజీ నిర్వాహకుల ఒత్తిడిమేరకు అప్పులు చేసి ఫీజులు కట్టారు. ఇప్పుడు తీసుకున్న వడ్డీలు కడుతున్నారు.

- చిత్తూరు

● 'పూజా'కాలం

దేవుళ్లకు మంచిరోజులు!

కొండకోనల్లో గమ్మున తమమానాన తాము ఉంటున్న దేవుళ్లకు మంచిరోజులు వచ్చేశాయి. గుళ్లూ గోపురాలు రాజకీయ జనాలతో కళకళలాడుతున్నాయి. మానవ ప్రయత్నంతో పాటు దైవ ప్రయత్నమూ తోడవ్వాలన్నది భారతీయ సంప్రదాయం. ఎంత కష్టపడినా ఫలితం అనుకూలంగా ఉండాలంటే దైవబలం తోడవ్వాలన్నది మనకున్న నమ్మకం. ఈ సంప్రయాలనూ, నమ్మకాలనూ తూచా తప్పకుండా పాటించేది రాజకీయాలలోనే. మరీ ఎన్నికలొచ్చాయంటే చాలు.. గుడులు, గోపురాలు తిరగడం, తమను లేదా తాము అభిమానించే నాయకుడిని గెలిపించాలని భక్తిగా దేవతలకు మొక్కడం రాజకీయ నాయకులకు ఆనవాయితీ. ఎన్నికలు పట్టుమని పదిరోజులు కూడా లేవిక. అందుకే హడావుడి తీవ్రమైపోయింది. ఒకవైపు ప్రచారాలను ఉధృతం చేస్తూనే, వీలు కల్పించుకుని ఆలయాలనూ సందర్శించేస్తున్నారు నాయకులు. కోరిన కోరిక తీరుస్తాడని స్థానికంగా నమ్మకం బాగా ఉన్న దేవతలను వెదకి మరీ, కొండకోనల్లో ఉన్నా సరే మండే ఎండలను లెక్క చేయకుండా నడిచే వెళ్లిపోతున్నారు. మనసారా మొక్కి 'విజయాన్ని అందించు సామీ' అని వేడుకుంటున్నారు. అలా టీడీపీ కుప్పం నియోజకవర్గ విస్తరణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు అనుచరగణంతో పైపాళ్యం పంచాయతీ కూసూరులో కొండ కోనల నడుమ కొలువైన సుబ్రహ్మణ్యస్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. 'అధినేత చంద్రబాబు నాయుడును లక్ష ఓట్ల మెజారిటీతో అఖండ విజయాన్ని అందించు స్వామీ' అంటూ మొక్కుకున్నారు.

- కుప్పం



కూసూరు దేవాలయంలో సురేశ్‌బాబు పూజలు

రెండు రోజుల కిందట చంద్రమాకులపల్లె సచివాలయం వద్ద 'పార్టీ' సందడి



మందు 'పార్టీ'లు

పోలింగ్ తేది దగ్గరపడే కొద్దీ పుంగనూరులో మందు 'పార్టీలు' ఎక్కువవుతున్నాయి. దీనికోసం గ్రామ సచివాలయాన్నే వేదికగా మార్చేశారు కొందరు వైసీపీ నేతలు. రెండురోజుల కిందట పుంగనూరు మండలం చంద్రమాకులపల్లె గ్రామంలో వైసీపీ నాయకులు ప్రచారం పూర్తి చేసుకున్నారు. ఆ రాత్రికి గ్రామసచివాలయం వద్దే ప్రచారంలో పాల్గొన్న వారికి మందు బాటిళ్లు, బిర్యాని ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈవిషయంపై టీడీపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది కూడా. ఇక పార్టీ క్యాడర్‌కు ప్రతి రాత్రి మందు, విందే. ఇలా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో మందు, విందు పార్టీలు జోరుగా సాగుతున్నాయి.

- పుంగనూరు

● నోట్ దిస్ పాయింట్

● ఓటరు గుర్తింపుకార్డును 1993లో అప్పటి ఎన్నికల ప్రధాన కమిషనరు టి.ఎన్.శేషన్ ప్రవేశ పెట్టారు. అక్కడ్నుంచి ఇప్పుడు ఎపిక్ ఓటరు కార్డుల వరకు వచ్చింది.



● 2011 జనవరి 25న మొట్టమొదటిసారిగా జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహించారు. అప్పటి నుంచి ప్రతి ఏటా జనవరి 25న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

● భారత ఎన్నికల కమిషన్ 1950 జనవరి 25న ఏర్పాటైంది. అప్పటినుంచి జిల్లాస్థాయిలో జిల్లా ముఖ్య ఎన్నికల అధికారిగా కలెక్టర్ వ్యవహరిస్తున్నారు.


- చిత్తూరు కలెక్టరేట్

టీడీపీ కంచుకోట

చిత్తూరు పార్లమెంటు చరిత్ర

తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక చిత్తూరు పార్లమెంటుకు 10 సార్లు ఎన్నికలు జరిగాయి. వీటిలో ఏడు సార్లు టీడీపీ గెలిచింది. చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న కుప్పం అసెంబ్లీ స్థానంలో అత్యధికంగా మెజార్టీ వస్తుండడం.. చిత్తూరు లోక్‌సభలో టీడీపీ అభ్యర్థి విజయానికి కలిసొచ్చే అవకాశం. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో ఈ స్థానం ఎస్సీలకు రిజర్వు అయింది. చిత్తూరు తొలి ఎంపీగా 1952-57 మధ్యకాలంలో టీఎన్ విశ్వనాథరెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచారు. ఎస్సీలకు రిజర్వు అయ్యాక తొలిసారి 2009లో టీడీపీ నుంచి నటుడు, దర్శకుడు ఎన్.శివప్రసాద్ ఎంపీగా గెలుపొందారు.

పదవీ కాలం	ఎంపీ పేరు	పార్టీ
1952-57	టీఎన్ విశ్వనాథరెడ్డి	కాంగ్రెస్
1957-62	ఎంఏ అయ్యంగార్	కాంగ్రెస్
1962-67	ఎన్‌జీ రంగా	స్వతంత్ర పార్టీ
1967-71	ఎన్‌పీసీ నాయుడు	కాంగ్రెస్
1971-77	పి.నరసింహారెడ్డి	కాంగ్రెస్
1977-80	పి.రాజగోపాలనాయుడు	కాంగ్రెస్
1980-84	పి.రాజగోపాలనాయుడు	కాంగ్రెస్
1984-89	ఎన్‌పీ ఝాన్సీలక్ష్మి	టీడీపీ
1989-91	జ్ఞానేంద్రరెడ్డి	కాంగ్రెస్
1991-96	జ్ఞానేంద్రరెడ్డి	కాంగ్రెస్
1996-98	రామకృష్ణారెడ్డి	టీడీపీ
1998-99	రామకృష్ణారెడ్డి	టీడీపీ
1999-2004	రామకృష్ణారెడ్డి	టీడీపీ
2004-09	డీకే ఆదికేశవులు	టీడీపీ
2009-14	శివప్రసాద్	టీడీపీ
2014-19	శివప్రసాద్	టీడీపీ
2019-24	ఎన్ రెడ్డెప్ప	వైసీపీ



విశేషాలు

● గుంటూరు జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నాయకుడు ఆచార్య ఎన్జీ రంగాను చిత్తూరు లోక్‌సభ ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపించారు. నెహ్రూ విధానాలను వ్యతిరేకించి కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన ఆయన స్వతంత్ర పార్టీని స్థాపించి 1962 ఎన్నికల్లో చిత్తూరు ఎంపీగా పోటీ చేసి గెలిచారు.

● నూతనకాల్వ రామకృష్ణారెడ్డి 1996, 98, 99 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీచేసి మూడుసార్లు గెలుపొందారు. హ్యాట్రిక్ విజయాన్ని అందుకుంది ఈయన ఒక్కరే. ఈయన మాజీ మంత్రి అమరనాథరెడ్డి తండ్రి.

అసెంబ్లీ నియోజక వర్గాలు

కుప్పం, పలమనేరు, పూతలపట్టు, చిత్తూరు, గంగాధరనెల్లూరు, నగరి, చంద్రగిరి

● చంద్రగిరి పూర్తిగా, నగరి సెగ్మెంట్‌లోని పుత్తూరు, వడమాలపేట మండలాలు తిరుపతి జిల్లాలో ఉన్నాయి.

● చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం రాజంపేట పార్లమెంటు పరిధిలో ఉంది.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి: ఆనందరెడ్డి



కుటుంబ సాధికార సారథుల సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరెడ్డి

రామకుప్పం, మే 3: పరిపాలనా దక్షుడైన టీడీపీ అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని ఆ పార్టీ రామకుప్పం మండల అధ్యక్షుడు ఆనందరెడ్డి, ప్రధానకార్యదర్శి నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి తెలిపారు. శుక్రవారం రామకుప్పం, చెల్దిగానిపల్లెల్లో నిర్వహించిన కుటుంబ సాధికార సారథుల సమావేశంలో వారు మాట్లాడారు. కుప్పంలో ప్రతి గ్రామానికీ తారురోడ్లు, రక్షిత మంచినీటి పథకాలు, సీసీరోడ్లు, ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ విజయాలను ఓటర్లకు వివరించాలని సూచించారు. అలాగే వైసీపీ దౌర్జన్యాలను తెలియజేయాలన్నారు. చంద్రబాబుకు లక్ష ఓట్ల మెజారిటీ వచ్చేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సర్పంచులు సురేష్, రామకృష్ణప్ప, నాయకులు నందారెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతుకు అస్వస్థత

పుంగనూరు రూరల్, మే 3: పొలం పనులు చేస్తున్న రైతు పాము కాటుతో అస్వస్థతకు గురయ్యాడు. స్థానికుల కథనం మేరకు.. చౌడేపల్లె మండలం పాళ్యంపల్లెకు చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు హరీష్(30) పొలంలో పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. అతడు కేకలు వేయడంతో పక్కపొలాల్లోని వారు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించి చౌడేపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి: మునస్వామి



వీర్నమలలో ప్రచారపర్వంలో మునస్వామి తదితరులు

రామకుప్పం, మే 3: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వస్తేనే పల్లెసీమలు ప్రగతి బాటలో పయనిస్తాయని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, బీసీసెల్ కార్యనిర్వాహకకార్యదర్శి పట్ర నారాయణాచారి తెలిపారు. శుక్రవారం వీర్నమల పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం చేశారు. అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నా, గ్రామాల్లో ప్రశాంత వాతావరణం కొనసాగాలన్నా ప్రజలంతా టీడీపీకి ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతలు రామ్మూర్తి, జయశంకర్, గజేంద్ర, నాగభూషణం, కృష్ణారెడ్డి, వెంకటాచలం, భూపతి, భువన్‌రెడ్డి, జేయి, రాజారాం, శంకర్‌చలం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం బాబును గెలిపించండి



ఆరిముత్తనపల్లెలో ప్రచారం చేస్తున్న గౌనివారి శ్రీనివాసులు, తదితర నాయకులు

శాంతిపురం, మే 3 : ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ ఉదయకుమార్, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు విజయరామిరెడ్డి, మాజీ ఎంపీపీ పుష్ప, మాజీ జడ్పీటీసీ శకుంతల కోరారు. శుక్రవారం మండలంలోని ఆరిముత్తనపల్లె, గడ్డూరు, వెంకటేపల్లె, మఠం గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కక్ష సాధింపు చర్యలతో జనం తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలియజేశారు. చంద్రబాబు సీఎం అయితే ప్రజలకు శాంతిభద్రతలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ఎల్.జయారెడ్డి, ఏఎంసీ నాగరాజు, రాజారెడ్డి, నాగభూషణంరెడ్డి, నారాయణరెడ్డి, రమేష్, రాధాక్రిష్ణ, కోదండ, శివశంకర్, మంజునాథ్, శివ, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన కాళిగానూరు వైసీపీ కార్యకర్తలు



ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టీడీపీలో చేరిన కాళిగానూరు చెందిన వైసీపీ కార్యకర్తలు, నాయకులు

శాంతిపురం, మే 3 : మండల పరిధిలోని కడపల్లె పంచాయతీ కాళిగానూరు గ్రామానికి చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టీడీపీలో చేరారు. గురువారం రాత్రి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వైసీపీ నేతలు మంజునాథ్, రామ్మూర్తి, నాగరాజు, మురుగేష్, సుధాకర్, నారాయణస్వామి, జయరాం, సుబ్రమణ్యం, వేణుగోపాల్, వెంకటరామప్పతోపాటు మరో 20 కుటుంబాలు బూత్ కన్వీనర్ సుబ్రమణ్యం, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు బీరేష్, యూనిట్ ఇన్‌చార్జి పెద్దన్నల సహకారంతో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా వడ్డెర సాధికార కమిటీ కన్వీనర్ కోళ్ల వెంకటేష్, దొరస్వామి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి

సోమల, మే 3: ఈ నెల 13న జరిగే ఎన్నికల సమయంలో కోడ్ ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవని సోమల ఎస్‌ఐ వెంకట నరసింహులు హెచ్చరించారు. శుక్రవారం నంజంపేటలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రజలకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఎన్నికల రోజున గ్రామాలకు కొత్త వ్యక్తులు వచ్చినా వారి వివరాలు సేకరించి పోలీసులకు సమాచారం చేరవేయాలన్నారు. ఎన్నికల నిబంధనలు తప్పక పాటించాలని కోరారు. ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని తెలియజేశారు.

పది రోజులు పనిచేస్తే.. అమరన్న ఐదేళ్లు సేవచేస్తాడు





టీడీపీలో చేరిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలాజియాదవ్, ఏడుచుట్లకోటలో టీడీపీలో చేరిన వైసీపీ వారు

వి.కోట, మే3 : ముదరందొడ్డి పంచాయతీ ఏడుచుట్లకోట గ్రామంలో 30 కుటుంబాలు వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. మాజీ మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో సర్పంచ్ సోదరుడు గురుస్వామి, వార్డు సభ్యులు చిన్నరాయుడు, యువత లవన్‌కుమార్, ఆనందప్ప, మురుగేష్, అష్రఫ్ టీడీపీ తీర్థం స్వీకరించారు. ● కొంగాటం పంచాయతీ గంధారమాకులపల్లె విశ్రాంత డీఎఫ్‌వో చెంగప్ప కుటుంబీకులు, వారి అనుచరులు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ● వి.కోటలో టీడీపీ పూర్వ వైభవానికి అందరూ సమష్టిగా పని చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు అన్నారు. శుక్రవారం అనంత పురం వద్ద మండలస్థాయి టీడీపీ నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కొత్తగా ఓటరుగా నమోదైన వారికి ఒకప్పుడు కుప్పం ఎలా ఉండేది.. చంద్రబాబు వచ్చాక ఎలా ఉందో వివరించాలని సూచించారు. మరో పది రోజులు కష్టపడి అమరన్న గెలుపు కోసం కృషిచేయాలని కోరారు. పోలింగ్ రోజున అనుసరించాల్సి వ్యూహాలను నేతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు రంగనాథ్, మండల తెలుగు యువత అధ్యక్షులు ధీరజ్ పాల్గొన్నారు.

టీడీపీలోకి మాజీ కౌన్సిలర్

పలమనేరు: పలమనేరు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పలువురు మాజీ మంత్రి అమరనాథరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పలమనేరు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బాలాజి యాదవ్, గంగార్‌ఫూర్ గ్రామానికి చెందిన మహేంద్ర రెడ్డి, మధుకుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

బైరెడ్డిపల్లె: మండలంలోని గొల్లచీమనపల్లెలో అమరనాథరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే నెల్లిపట్లలో అమరనాథరెడ్డి సతీమణి రేణుకారెడ్డి ప్రచారం చేశారు. అలాగే పాతపేటలో టీడీపీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ప్రధానకార్యదర్శి సుబ్రమణ్యంశెట్టి, మాజీ ఎంపీపీ కృష్ణవేణి, మాజీ జడ్పీటీసీ రాధమ్మ, నాయకులు పాల్గొన్నారు.

గతం మరిస్తే అధోగతే..!



పళనికి పార్టీ కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానిస్తున్న రాజ్‌కుమార్

కుప్పం, మే 3: కుప్పం ప్రజలు గతాన్ని ఎప్పుడూ మరచి పోవద్దని టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ అన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో జరిగిన అభివృద్ధిని, అందించిన సంక్షేమాన్ని ఏమరు పాటున మరిస్తే మళ్లీ అరాచక పాలనకు ఆహ్వా నం పలికినట్లవుతుందని, భవిష్యత్తు అంధకారంగా మారుతుందని హెచ్చరించారు. కుప్పం పురపాలక సంఘం 8వ వార్డు పరిధిలోని పలార్లపల్లె, 1వ వార్డు పరిధిలోని సామగుట్టపల్లెల్లో ఆయన పార్టీ శ్రేణులో కలసి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కుప్పం తిరిగి అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఇంటింటికీ తిరుగి సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు.

చంద్రబాబుపై నమ్మకంతోనే టీడీపీలోకి

పలార్లపల్లెలో పళనితోపాటు ఆయన కుటుంబ సభ్యులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. రాజ్‌కుమార్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్యాయత్నం

పుంగనూరు రూరల్, మే 3: కుటుంబకలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. ఈ సంఘటన పుంగనూరులో శుక్రవారం జరిగింది. కుటుంబసభ్యుల కథనం మేరకు.. పట్టణంలోని రహ్మత్‌నగర్‌కు చెందిన మహ్మమద్‌అలీ (35) కుటుంబ కలహాలతో ఇంటిలోనే పురుగులమందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. గుర్తించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్సలు అందించారు.

పలుచోట్ల చిరుజల్లులు...కాస్త ఉపశమనం



కుప్పంలో చిరుజల్లులు పడుతున్న దృశ్యం

కుప్పం, మే 3: కుప్పంలో శుక్రవారం మధ్యాహ్నం చిరుజల్లులు కురిశాయి. ఉన్నట్టుండి ఆకాశం మేఘావృతమై తీవ్రమైన ఈదురుగాలులు వీచాయి. ఆపైన సుమారు అర్ధగంటపాటు వాన కురిసింది. కుప్పమంతా ఒకేసారి కాకుండా ఒక్కోచోట ఒక్కో సమయంలో అర్ధగంట నుంచి గంట పాటు జల్లులు పడ్డాయి. వర్షం తగ్గాక యథావిధిగా వేసవితాపం నెలకొంది.

పలమనేరు: పలమనేరులో శుక్రవారంఓ మోస్తరు వర్షం కురిసింది. గురువారం సాయంత్రం అరగంట వర్షం కురవగా శుక్రవారం సాయంత్రం 20 నిమిషాలు కుండపోత వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. ఎండవేడిమికి అల్లాడుతున్న పలమనేరు ప్రజలకు ఈ వర్షాలు కొంత చల్లదనాన్ని అందించాయి.

సోమల: సోమలలో మధ్యాహ్నం 3 గంటల నుంచి దాదాపు 20 నిమిషాల పాటు చిరుజల్లులు కురిశాయి. పెద్దఉప్పరపల్లె, ఆవులపల్లె, అన్నెమ్మగారిపల్లె తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో ఓ మోస్తారు వర్షం కురిసింది. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి. వరికోతలు చేస్తున్న రైతులు ధాన్యం నిల్వలు కాపాడుకొనేందుకు ఇబ్బందులు పడ్డారు.

టీడీపీకి బ్రాహ్మణ మహిళ విరాళం



గౌనివారి శ్రీనివాసులుకు విరాళం అందజేస్తున్న హరిణి

రామకుప్పం, మే 3: రామకుప్పం పట్టణానికి చెందిన బ్రాహ్మణ మహిళ హరిణి టీడీపీకి రూ.10వేలు విరాళం అందజేశారు. శుక్రవారం రామకుప్పంలో జరిగిన కుటుంబ సాధికార సారథుల సమావేశంలో విరాళం మొత్తాన్ని ఆమె మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ పాలనలో కుల, మత బేధాలు లేకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందాయన్నారు. వైసీపీ పాలనలో వివక్షత కొనసాగుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించాలని రాష్ట్రంలో అందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయన్న ఆశాభావంతోనే తాను పార్టీకి విరాళం అందించానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ సీతాపతి, తెలుగు యువత మండల అధ్యక్షుడు విశ్వనాథ్, మాజీ సర్పంచు రామకృష్ణప్ప, మాజీ ఎంపీటీసీ టీవీరవి, నేతలు రామలింగారెడ్డి, వెంకటరమణ, అవినాశ్, మంజునాథ్, బాలరాజు, నరిసింహా, దయానంద తదితరులు పాల్గొన్నారు.

ఈడిగ మహాజన సంక్షేమ సంఘం కార్యవర్గం

చిత్తూరు (సెంట్రల్), మే 3: చిత్తూరు జిల్లా ఈడిగ మహాజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా పోకల త్యాగరాజులును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు అట్లూరి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్, ఉపాధ్యక్షులుగా మోహన్, కిరణ్, చెంగ్రాయలు, వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దొరబాబు, కార్యదర్శులుగా జ్ఞానశేఖర్, లక్ష్మీనారాయణ, ప్రసన్నకుమార్, గౌరవ అధ్యక్షులుగా పెరుమాల్, రాజగోపాల్, మణినాయుడు, నగర అధ్యక్షుడిగా కేశవులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

తాగునీటి సమస్య లేకుండా చూడండి

పాలసముద్రం, మే 3: వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శ్యామల కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ శ్యామల అధ్యక్షతన మండలమీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనదుర్గాపురం, తిరుమలరాజుపురం, సీఎంకండ్రిగ గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొనివుందని, వాటిని అధికారులు పరిష్కరించాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఇంటిపట్టునే ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని డాక్టర్ మోహనకృష్ణ సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ అన్ను, వైస్ ఎంపీపీలు శేఖర్, పుష్ప, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి ఆలయానికి రూ.లక్ష విరాళం



ఐరాల(కాణిపాకం), మే 3: స్వయంభు కాణిపాక వరసిద్ధుడి ఆలయానికి శుక్రవారం రాత్రి లక్ష రూపాయలు హైదరాబాద్‌కు చెందిన రాంప్రసాద్ విరాళంగా విరాళంగా అందించారు. ఇందులో రూ.50,000 నిత్యాన్నదానానికి, రూ.50,000 గో సంరక్షణ ట్రస్టుకు అందిచినట్లు సూపరింటెండెంట్ కోదండపాణి తెలిపారు. విరాళదాతకు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం కల్పించారు. దర్శనానంతరం దాతను వేదాశీర్వాద మండపంలో వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయానందరెడ్డికి ఓటేస్తే రౌడీ రాజ్యం

● దళిత నేత పున్నాక సురేష్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), మే 3: విజయానందరెడ్డికి ఓటు వేస్తే చిత్తూరులో రౌడీ రాజ్యం వస్తుందని దళిత సంఘం నేత పున్నాక సురేష్ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అనుచరులపై విజయానందరెడ్డి అనుచరులు దాడి చేయడం బాధాకరమన్నారు. దీనిని దళిత సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి రౌడీయిజానికి చరమగీతం పాడాలంటే ఓటు ద్వారా విజయానందరెడ్డిని ఇంటికి సాగనంపాలని సురేష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంకటాద్రి, వెంకటేష్, రవి, ప్రసాద్, ధనరాజ్, సునీల్, మోహన తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం



ఉపాధి హామీ పనిస్థలంలో కూలీల వద్ద ప్రచారం చేస్తున్న ప్రేమ్‌కుమార్

కుప్పం రూరల్, మే 3: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యమిస్తామని ఆ పార్టీ కుప్పం మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి మండలంలోని పైపాళ్యం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను గురించి వివరించారు. సమీపంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో మాట్లాడుతూ చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కోరారు. టీడీపీ ప్రభుత్వం రాగానే గ్రామాల్లోని తాగునీరు, రోడ్లు, కాలువలు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు.

వైసీపీలో దళితులవి బానిస బతుకులు



ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

బంగారుపాళ్యం, మే 3: వైసీపీలో ఎమ్మెల్యేగా ఉంటే కూడా అగ్రవర్ణాల వారి వద్ద బానిసలుగా బతకాల్సి వస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వాపోయారు. శుక్రవారం బంగారుపాళ్యంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో 100మంది మహిళలు వైసీపీ నుంచి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు రవీంద్ర నాయుడు పాల్గొన్నారు.

పాలసముద్రం : గంగాధరనెల్లూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ బాబు మండలంలోని ఎస్‌ఆర్‌ఆర్ కండ్రిగ, కేజే పురం, శ్రీకావేరిరాజుపురం, పాలసముద్రం, వెంగళరాజుకుప్పం, సింహరాజుపురం పంచాయతీల్లో ఇంటింటికీ వెళ్ళి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కన్నన్, పుష్పరాజ్, సుబ్బరాయలు, తులసి, బుజ్జి రెడ్డి, జయచంద్రన్, చెందిల్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు



చౌడేపల్లె,మే5: పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వినోద్‌కుమార్‌రెడ్డి, శ్రావణిలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సెలవుల్లో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి



మాట్లాడుతున్న సీఐ రాఘవరెడ్డి

పుంగనూరు, మే3: వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని పుంగనూరు సీఐ రాఘవరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిల్లలు ఈతకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు ఒంటరిగా పంపరాదని, ఎవరైనా సహాయకులు ఉన్న సమయంలో ఈత నేర్చుకోవాలని సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. సారా, మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పుంగనూరు సర్కిల్ పరిధిలో మూడు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ చెక్‌పోస్టు ద్వారా ఇప్పటివరకు ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.5,23,610లు నగదు సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

నీటికోసం.. పొలంబాట



సోమల మండలంలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లిమంద పంచాయతీ కంచెంవారిపల్లెలో మంచి నీటి పథకం బోరు లో నీరు రాకపోవడంతో సమస్య నెలకొంది. దీంతో మహిళలు వారం రోజులుగా తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయిస్తున్నారు. అధికారులు స్పందించి తాగు నీటి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

-సోమల

వైసీపీని చిత్తుచిత్తుగా ఓడిద్దాం: చల్లా బాబు



చెరువుముందరపల్లిలో పర్యటిస్తున్న చల్లా రామచంద్రారెడ్డి

కల్లూరు, మే 3: పుంగనూరు నియోజకవర్గంలో వైసీపీని చిత్తు చిత్తుగా ఓడిద్దామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి తెలిపారు. పులిచెర్ల మండలం 106 రామిరెడ్డిగారి పల్లి, రేణుమాకులపల్లి, గడ్డం వారిపల్లి పంచాయతీల్లో శుక్రవారం చల్లా రామ చంద్రారెడ్డి ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు రూ.1500, ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, చదువుకునే ప్రతిబిడ్డకూ ఏడాదికి రూ.15వేలు, వృద్ధాప్య పింఛన్ రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీ నాయకులు రామనాథం నాయుడు, వెంకటరమణ, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్ల: మండలంలోని గానుగచింత పంచాయతీలో చల్లా రామచంద్రారెడ్డి సతీమణి చల్లా సుప్రియారెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు క్రిష్ణమనాయుడు, శేషాద్రినాయుడు, ముద్దుక్రిష్ణ, మల్లికార్జుననాయుడు, అమరనాథ రెడ్డి, మధుసూదననాయుడు, లోకనాథరెడ్డి, జేసీబీ బాబు పాల్గొన్నారు.

సోమల: ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గన్నా మదన్‌మోహన్ బాబు కార్యకర్తలతో కలసి సోమల, గన్నావారి పల్లె, చెన్నయ్యగారి పల్లెల్లో ప్రచారం నిర్వహించారు. ● జనసేన మండల అధ్యక్షుడు నాగభూషణం రాయల్ చిన్న ఉప్పరపల్లె పంచాయతీలో టీడీపీ నాయకులతో కలిసి ప్రచారం చేశారు.

చౌడేపల్లె: చల్లా రామచంద్రారెడ్డి సోదరి వీణారెడ్డి మండలంలోని శెట్టిపేట పంచాయతీలోని ఎర్రప్పల్లె, శెట్టిపేట, ఎర్రగానిపల్లె, తోటకురప్పల్లె, మేకలచిన్నేపల్లె, ముదిరెడ్డిపల్లె, ఆమినిగుంట పంచాయతీలోని నూనేముద్దలపల్లె, నుంజార్లపల్లె తదితర గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ● టీడీపీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్‌రెడ్డి తల్లి రాజే శ్వరమ్మ గడ్డంవారిపల్లె పంచాయతీలోని తెల్లనీళ్లపల్లె, చౌడగానిపల్లె, గడ్డంవారిపల్లె పంచాయతీలో ప్రచారం చేశారు. ● చౌడేపల్లెలో ప్రదీప్ రాజు ఆధ్వర్యలో ప్రచారం నిర్వహించారు. మం డలంలోని అన్ని పంచాయతీలలో స్థానిక కార్య కర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చంద్రవదనమ్మ, విజయలక్ష్మి, ప్రదీప్ రాజు, లక్ష్మీపతిరాజు, శ్రీనివాసులు నాయుడు, ఓబుల్‌రెడ్డి, కల్యాణ్, హరిప్రసాద్, బోజనాలరెడ్డి, కార్తీక్, ప్రభాకర్, పవన్, జనసేన నాయకులు హేమంత్, బీజేపీ నాయకులు నానబాల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వేరుశెనగ విత్తనాల అలంకరణలో విరూపాక్షి మారెమ్మ



పుంగనూరు రూరల్, మే3: పట్టణ నడిబొడ్డున వెలసిన విరూపాక్షి మారెమ్మ శుక్రవారం వేరుశెనగ విత్తనాల అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయాన్నే అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి మామిడి, వేప ఆకులతో తోరణాలు కట్టి అమ్మ వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు ఉపవాసాలతో అమ్మవారికి చీరలు, రవికెలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

24న దుర్గాంబ పుష్పపల్లకి సేవ

చిత్తూరు కల్చరల్‌: గిరింపేట దుర్గాంబకు ఈనెల 24న సాయంత్రం పుష్పపల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు ఈవో మునిశేఖర్‌ తెలిపారు. ఉదయం జీడీ గోపి ఉభయంతో అమ్మవారికి మహాభిషేకం, దీపారాధనలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు.

కోసలనగరంలో వలంటీర్ల రాజీనామా

విజయపురం: మండలంలోని కోసలనగరంలో శుక్రవారం వలంటీర్లు రాజీనామా చేశారు. శుక్రవారం వలంటీర్లు అనిత, దాము, సుబ్రహ్మణ్యం, నారాయణ ఎంపీడీవో బ్రహ్మయ్యకు వినతిపత్రం సమర్పించారు.

పోలింగ్‌ తేదీని గుర్తు చేస్తూ బ్యాడ్జీల పంపిణీ

చిత్తూరు, మే 3: సార్వత్రిక ఎన్నికలను గుర్తు చేస్తూ నగరపాలక సంస్థ స్వీప్‌ బృందం నగరంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పొలెస్ ట్రాకింగ్‌ వద్ద, మెసానికల్‌ మైదానం వద్ద 'మర్చిపోకండి పోలింగ్‌ తేదీ మే 13న, ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు వేయండి' అంటూ పోలింగ్‌ తేదీని ముద్రించిన బ్యాడ్జిలను పంపిణీ చేశారు. శిక్షణ శిబిరంలో ఉన్న క్రీడాకారులకు, వాకర్స్‌, పాదచారులకు ఎపికల్‌ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో అనిల్‌కుమార్‌ నాయక్‌, స్వీప్‌ నోడల్‌ అధికారి చిన్నయ్య పాల్గొన్నారు.

పోస్టల్‌ బ్యాలెట్‌ వంద శాతం వినియోగించాలి

చిత్తూరు (సెంట్రల్‌), మే 3: ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది పోస్టల్‌ బ్యాలెట్‌ ద్వారా ఓటు హక్కును వంద శాతం వినియోగించుకునేలా చూడాలని ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు బాలాజీ, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ఒక ప్రకటనలో ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం చాలా మంది పోస్టల్‌ బ్యాలెట్‌ వినియోగించుకోలేక పోయారని, వీరికి మరో అవకాశమివ్వాలని కోరారు.

ఈడిగ మహాజన సంక్షేమ సంఘం కార్యవర్గం

చిత్తూరు (సెంట్రల్‌), మే 3: చిత్తూరు జిల్లా ఈడిగ మహాజన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా పోకల త్యాగరాజులను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు ఆర్మూరి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేష్‌, ఉపాధ్యక్షులుగా మోహన్‌, కిరణ్‌, చెంగల్రాయులు, వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్‌ కార్యదర్శిగా దొరబాబు, కార్యదర్శులుగా జ్ఞానశేఖర్‌, లక్ష్మినారాయణ, ప్రసన్నకుమార్‌, గౌరవ అధ్యక్షులుగా పెరుమాళ్‌, రాజగోపాల్‌, మణినాయుడు, నగర అధ్యక్షుడిగా కేశవులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

నీటి సమస్య లేకుండా చూడండి



మాట్లాడుతున్న ఎంపీడీవో రామనాథ రెడ్డి

పాలసముద్రం, మే 3: వేసవి దృష్ట్యా తాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ శ్యామల కోరారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీపీ శ్యామల అధ్యక్షతన మండలసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనదుర్గాపురం, తిరుమలరాజుపురం, సీఎంకండ్రిగ గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొనివుందని, వాటిని అధికారులు పరిష్కరించాలని కోరారు. విద్యుత్‌శాఖ అధికారులు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఐంటిపట్టునే ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లాలని డాక్టర్‌ మోహనకృష్ణ సూచించారు. సమావేశంలో జడ్పీటీసీ అన్ను వైస్‌ ఎంపీపీలు శేఖర్‌, పుష్ప, ఎంపీటీసీలు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి ఆలయానికి లక్ష విరాళం



ఐరాల(కాణిపాకం), మే 3: స్వయంభు కాణిపాక వరసిద్ధుడి ఆలయానికి శుక్రవారం రాత్రి లక్ష రూపాయలు హైదరాబాదుకు చెందిన రాంప్రసాద్‌ విరాళంగా విరాళంగా అందించారు. ఇందులో రూ.50,000 నిత్యాన్నదానానికి, రూ.50,000 గో సంరక్షణ ట్రస్టుకు అందినట్లు సూపరింటెండెంట్‌ కోదండపాణి తెలిపారు. విరాళదాతకు ఆలయ మర్యాదలతో స్వామి దర్శనం కల్పించారు. దర్శనానంతరం దాతను వేదాశీర్వాద మండపంలో వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్‌ రమేష్‌ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని నమ్మి, ఆస్తులు అమ్ముకుని రోడ్డుపైకి వచ్చా

- దళితుడనే నన్ను దూరం పెట్టారు
- మాజీ కార్పొరేటర్‌ భర్త మార్తాల్‌ శివకుమార్‌



మాట్లాడుతున్న మార్తాల్‌ శివకుమార్‌

చిత్తూరు సిటీ, మే 3: వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకోసం పనిచేశా... పార్టీ కోసం ఉన్న ఇల్లు అమ్ముకుని ప్రస్తుతం రోడ్డుపైకి వచ్చా' అని వైసీపీ మాజీ కార్పొరేటర్‌ భర్త మార్తాల్‌ శివకుమార్‌ ఆరోపించారు. శుక్రవారం చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ తాను దివంగత వైఎస్‌ఆర్‌కు వీరాభిమానిని చెప్పారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు చేశానన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక తిరిగి కార్పొరేటర్‌గా అవకాశం ఇవ్వాలని అడిగినా ఇవ్వలేదన్నారు. కనీసం కోఆప్షన్‌ పదవి ఇవ్వమని అడిగినా ఇవ్వలేదన్నారు. పార్టీ కోసం తమ ఆస్తులు అమ్ముకుని సేవ చేసినా నాయకులు తమను గుర్తించలేదన్నారు. తాము నివసిస్తున్న 11వ డివిజన్‌లో పోటీచేసే అవకాశం ఎన్నిసార్లు అడిగినా, ఈ డివిజన్‌కు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అంజలి రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. తాను దళితుడనే తనను దూరం పెడుతున్నారని ఆరోపించారు. ఇంత జరిగినా ఏ ఒక్క వైసీపీ నేత తనకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

వెయ్యి కోట్ల ఆస్తి నీకెలా వచ్చింది 'స్వామీ'?

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ థామస్‌

గంగాధరనెల్లూరు, మే 3: డిప్యూటీ సీఎం నారాయణస్వామికి రూ.వెయ్యి కోట్ల ఆస్తి ఏవిధంగా వచ్చిందో ప్రజలకు చెప్పాలని, ఏం వ్యాపారం చేసి సంపాదించారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ వి.ఎం.థామస్‌ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గంగాధరనెల్లూరు మండలం తుంగుండ్రంలో శుక్రవారం రాత్రి ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ నియోజకవర్గంలో నారాయణస్వామి కొంతమందితో నాసిరకం మద్యాన్ని తయారుచేసి అక్రమంగా సంపాదించుకోవడం, ఇసుక, గుట్టలను సైతం తవ్వేసి, ఆ దోపిడీ ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించుకున్నారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. అలాగే తుంగుండ్రం పంచాయతీ గ్రామాల్లో థామస్‌ సతీమణి శాంతిరెడ్డి ఇంటింటికి వెళ్లి తనభర్త థామస్‌ను ఎమ్మెల్యేగా, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఏర్పగుంట కృష్ణమనాయుడు, రాంబాబురెడ్డి, శ్రీదేవియాదవ్‌, స్వామిదాస్‌, దేవసుందరం, నియాజ్‌అలీ, నీరజాక్షులురెడ్డి, జ్యోతిరెడ్డి, నరసింహులునాయుడు, పాచిగుంట రఘునాథనాయుడు, బాబునాయుడు, జనసేన నేతలు పొన్న యుగంధర్‌, సురేష్‌రెడ్డి, బీజేపీ నేతలు మణివర్మ, మురళి, సుందరరాజు, నారాయణాచ్చారి పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: మండలంలోని జీఎంఆర్‌ పురం, దానగిరుంగ్రామంలో టీడీపీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్‌ నాయుడు ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌ సిక్స్‌ గురించి వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు రుద్రయ్యనాయుడు, నీరజాక్షురెడ్డి, పుల్లూరుబాబు, వాసునాయుడు, ఎస్‌.కుమార్‌, హేమాద్రి యాదవ్‌, బాబు నాయుడు, వేమ నాయుడు, గురునాథం, బాలాజీ నాయుడు, రవి, తమ్మూరు లోకేష్‌, తమ్మూరు నాగరాజు, జనసేన నాయకుడు చందు, చార్లెస్‌ తదితరులు పాల్గొన్నారు.



ఆవలకొండలో ర్యాలీగా వెళుతున్న డాక్టర్‌ థామస్‌

పాలసముద్రం: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ థామస్‌, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చిత్తూరు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి వాసునాయుడు నాయకులతో కలిసి తిరుమలరాజువురంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి పొన్నా యుగంధర్‌, టీడీపీ నాయకులు శేఖర్‌ రాజు, రవినాయుడు, దాము, మాజీ ఎంపీపీ మోహన్‌, రమేష్‌ పాల్గొన్నారు.

కార్వేటినగరం: కార్వేటినగరం మండలం గోపిశెట్టిపల్లికి చెందిన పళని రెడ్డి 30 మంది అనుచరులతో టీడీపీలో చేరారు. రాష్ట్ర టీడీపీ యువ మోర్చా నాయకుడు నడింపల్లి యువరాజు ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యకర్త పళని రెడ్డి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌ థామస్‌ సోదరుడు నిరి, టీడీఎం మాజీ సర్పంచ్‌ గోవిందస్వామి, టీడీపీ నాయకుడు జయచంద్రరాజు పాల్గొన్నారు.

వైసీపీలో దళితులకు బానిస బతుకులు

బంగారుపాళ్యం, మే 3: వైసీపీలో ఎమ్మెల్యేగా ఉంటే కూడా అగ్రవర్ణాల వారి వద్ద బానిసలుగా బతకాల్సి వస్తుందని ఎమ్మెల్యే ఎంఎస్‌ బాబు వాపోయారు. శుక్రవారం బంగారుపాళ్యంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మిప్రసన్న కుమార్‌ ఆధ్వర్యంలో 100మంది మహిళలు వైసీపీ నుంచి కాంగ్రెస్‌ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కాంగ్రెస్‌ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్‌ బాబు కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు రమేశ్‌బాబు నాయుడు పాల్గొన్నారు.

పాలసముద్రం: గంగాధరనెల్లూరు కాంగ్రెస్‌ పార్టీ అభ్యర్థి రమేష్‌ బాబు మండలంలోని ఎస్‌ఆర్‌ఆర్‌ కండ్రిగ, కేజే పురం, శ్రీకావేరిరాజుపురం, పాలసముద్రం, వెంగళరాజుకుప్పం, సింహరాజపురం పంచాయతీల్లో ఇంటింటికి వెళ్లి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు కన్నన్‌, పుష్పరాజ్‌, సుబ్బరాయులు, తులసి, బుజ్జిరెడ్డి, జయచంద్రన్‌, చెంబిరెగణ తదితరులు పాల్గొన్నారు.



ఎంఎస్‌ బాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన మహిళలు

ఉమ్మడి మ్యానిఫెస్టోకు అనూహ్య స్పందన

పూతలపట్టు టీడీపీ అభ్యర్థి మురళీమోహన్‌





పూల చిరంజీవిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న మురళీమోహన్‌, టీడీపీలో చేరుతున్న బలిజపల్లి గ్రామస్తులు

పూతలపట్టు, మే3: ఎన్డీయే మేనిఫెస్టోపై ప్రజలు, రైతులు, నిరుద్యోగ యువత నుంచి అనూహ్య స్పందన వస్తోందని పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ మురళీమోహన్‌ అన్నారు. శుక్రవారం మండలంలోని చిటిపిరాళ్ల, వేపూతనపల్లి, గొడుగుచింత పంచాయతీలలో ప్రచారం నిర్వహించారు. కాటమిరాజపల్లెలో వేపనపల్లికి చెందిన వైసీపీనేత పూల చిరంజీవి తన అనుచరులతో కలిసి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యువరాజు నాయుడు, దొరబాబు చౌదరి, గంగారపు గోపి, ప్రతాపనేని చంద్రమౌళి, బాబురావు, ఉట్ల నాగరాజు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మొగిలివారిపల్లె పంచాయతీ బలిజపల్లికి చెందిన 45 కుటుంబాలు మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్‌ ఆధ్వర్యంలో శుక్రవారం వైసీపీ నుంచి టీడీపీలో చేరారు. అలాగే రాగిమానిపెంట ఆదిఆంధ్రవాడ, రాగిమానిపెంట, తిమ్మోజిపల్లె, బండ్లదొడ్డి, కీరమండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్‌ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సూపర్‌ సిక్స్‌ కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్‌ ఇన్‌చార్జిలు ఎన్‌పీ ధరణి, కోదండ ప్రకాష్‌ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, నాగరాజ్‌ నాయుడు, బాలకృష్ణ, గోపాల్‌, జనార్దన్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికులకు పెండింగ్‌ జీతాలు చెల్లిస్తాం

ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌

చిత్తూరు సిటీ, మే 3: టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికులు, ఉద్యోగుల పెండింగ్‌ జీతాలు చెల్లిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ హామీ ఇచ్చారు. శుక్రవారం బీవీ రెడ్డి కాలనీలోని జేజేఎం కార్యాలయంలో షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికులు గురజాలను కలిసి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికులు మాట్లాడుతూ తమకు రావాల్సిన వేతన బకాయిలు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. షుగర్‌ ఫ్యాక్టరీలో కన్సాలిడేటెడ్‌ ఉద్యోగులు 320 మంది ఉన్నారని, వీరికి రావాల్సిన జీతభత్యాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 14వేల మంది షేర్‌ హోల్డర్లు షుగర్‌ ఫ్యాక్టరీలో పెట్టుబడి పెట్టారన్నారు. అనంతరం గురజాల మాట్లాడుతూ రైతుల కళ్లలో ఆనందాన్ని నింపడమే టీడీపీ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో మాజీ షుగర్‌ ఫ్యాక్టరీ ఛైర్మన్‌ ఎన్‌పీ రామకృష్ణ, షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికుల సంఘం అధ్యక్షుడు సెంథిల్‌ నాదన్‌, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంలో భాగంగా గురజాల సతీమణి ప్రతిమ నగరంలోని 5, 40, 41 డివిజన్ల పరిధిలో ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఉమ్మడి ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే సీకే బాబు,



జగన్మోహన్‌కుమద్దతు తెలుపుతున్న షుగర్‌ ఫ్యాక్టరీ కార్మికులు

ఆయన కుమారుడు సీకే సాయి కృష్ణారెడ్డి నగరంలోని 31వ డివిజన్‌ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్‌, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం 35, 36 డివిజన్లకు చెందిన టీడీపీ బూత్‌ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కో ఆప్షన్‌ సభ్యులు కోలా కిరణ్‌, మాజీ కౌన్సిలర్‌ రాజా, నవీన్‌, దివ్య, సుధ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి మ్యానిఫెస్టోతో అన్నివర్గాల అభ్యున్నతి : గాలి భాను

నిండ్ర, మే 3: ఎన్డీయే ఉమ్మడి మ్యానిఫెస్టోతో అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమని నగరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్‌ అన్నారు. మండలంలోని అత్తూరు, ఇరుగువాయి గ్రామాల్లో శుక్రవారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని అన్నారు. గ్రామాల్లో నూతన వసతుల కల్పన కోసం కృషి చేస్తామన్నారు. సైకిల్‌ గుర్తుపై ఓటే వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్‌ను, ఎంపీ అభ్యర్థి ప్రసాదరావును గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరావు, నాయకులు గిరిబాబు, గాలి రమేష్‌నాయుడు, లోకేష్‌, కటువ్య, పురుషోత్తం నాయుడు, దామునాయుడు, విజయకుమార్‌, రాజగోపాల్‌, మాజీ ఎంపీపీ రమేష్‌, బుజ్జి, జయరాజా, స్వయంరాజ్‌, చిన్న, సురేష్‌, బాలాజీ, సంధ్య పాల్గొన్నారు.



అత్తూరులో ప్రజలతో మాట్లాడుతున్న గాలి భాను

వడమాలపేట: వడమాల మాజీ సర్పంచ్‌ గాండ్లి చలపతి యాదవ్‌ తమ అనుచరులతో టీడీపీలో చేరారు. గాలి భాను ప్రకాష్‌ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనందరి భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధి చినబాబు, టీడీపీ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి దామోదరనాయుడు, నాయకులు ఉదయ్‌ యాదవ్‌, నాగరాజు, రాధాకృష్ణమ్మ రాజు, చైతన్య, వినోద్‌, వెంకటసుబ్బయ్య జయదేవరాజు, చంద్రరాజు, రాజేష్‌ తదితరులు పాల్గొన్నారు.

నాటకీయ పరిణామాల నడుమ రథం తొలగింపు

చిత్తూరు కల్చరల్‌, మే 3: నగరంలోని కోదండరామాలయ రథాన్ని చర్చివీధి నుంచి శుక్రవారం పలు నాటకీయ పరిణామాల నడుమ రంగనాయకుల వీధిలోని శివాలయానికి తరలించారు. ఒక వైపు ఆలయ ఈవో శుక్రవారం సాయంత్రం రంగాచారి వీధికి తరలించాలని, మరో వైపు విశ్వహిందూ పరిషత్‌ నాయకులు ఆలయ వాహనమండపంలో ఉంచాలని పట్టుబడుతుండటంతో ఎండోమెంట్‌ ఏసీ ప్రసన్నలక్ష్మి ఆధ్వర్యంలో నగర ట్రాఫిక్‌ పోలీసులు స్వామి వారి తేరును స్థానిక శివాలయానికి తరలించారు. శుక్రవారం ఉదయం నుంచి తేరు వద్ద వీధికి ఆధ్వర్యంలో విహెచ్‌పీ నాయకులు బైఠాయించడం, వారితో దేవాదాయశాఖ అధికారులు చర్చలు నిర్వహించడం, పలిచక వాదోపవాదాలు జరిగాయి. చీటమ్మెడ మధ్య ఐటీఐల కారు పరిమితి మీరిన పాలకవర్గం తమకు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో అధికారులు తగినంత గౌరవం ఇవ్వలేదని ఆలయ నిబ్బందితో గొడవకు దిగడం, దీంతో తేరు వివాదం వివాదంగా మారింది. ఇదిలా ఉండగా వాహన మండపంలో తేరు ఉంచడానికి అడ్డంగా ఉన్న ఎర్రగడ్డల దుకాణం మూసి వెయ్యాలని వీహెచ్‌పీ నాయకులు దుకాణం యజమానిని నిలదీశారు. ఆందోళన విరమించడంతో దేవాదాయశాఖ ఏసీ ప్రసన్నలక్ష్మి తేరు వద్దకు వచ్చి ఎర్రగడ్డల మండీని సీజ్‌ చేశారు ఆమె నగర పోలీసుల సహాయంతో స్థానిక శివాలయానికి రథాన్ని తరలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తేరు తరలింపులో నిర్లక్ష్యం వహించిన ఆలయ ఈవో సుబ్రమణ్యంనాయుడు, అర్చకులు వేణుగోపాల్‌పై క్రమశిక్షణా చర్యలకు దేవాదాయశాఖ కర్నూలు డిప్యూటీ కమిషనరుకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.



రథం వద్ద ధర్నా చేస్తున్న వీహెచ్‌పీ కార్యకర్తలు

వైసీపీ వచ్చినప్పటి నుంచి మాకు వేధింపులే

- అత్తామామల కేసులో సాక్షుల్ని బెదిరించారు
- నా మీద సివి కారు ఎక్కించి.. నామీదే హత్యాయత్నం కేసు
- వైసీపీ అభ్యర్థికి ఓటేస్తే రౌడీ రాజకీయాలు పెరుగుతాయి
- మాజీ మేయర్‌ కటారి హేమలత



చిత్తూరు సిటీ, మే 3: తన అత్తామామ కటారి అనురాధా మోహన్‌లను ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. కరోనా ఆమె భర్త కటారి ప్రవీణ్‌ను తీసుకెళ్లి పోయింది. మరోవైపు వైసీపీ నేతలు అడుగడుగునా తమను ఇబ్బందులు పెట్టారు. అయినా వెరవక ప్రత్యర్థుల్ని రాజకీయంగా ఎదుర్కొంటున్నారు. చిత్తూరులో ఈసారి టీడీపీ గెలవాలని నిత్యం శ్రమిస్తున్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ మాజీ మేయర్‌ కటారి హేమలత గురించి ఆంధ్రజ్యోతి ప్రత్యేక ఇంటర్వ్యూ..

రాజకీయంగా అణచివేసేందుకు ప్రయత్నించారు

వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు. అత్తామామల కేసులో జైలులో ఉన్నవారికి సాయం చేస్తూ మమ్మల్ని బెదిరించిన మనుషులున్నారు. సాక్షుల్ని కూడా బెదిరించారు. మా ఆనవులర్ని వైసీపీలోకి లాగేందుకు ప్రయత్నించారు. మా కుటుంబం ఎదగకూడదని ప్రయత్నాలు చేశారు.

అక్రమ కేసులతో వేధింపులు

మా అనుచరుడి మీద పోలీసులు అక్రమ గంజాయి కేసు పెట్టి వైసీపీలోకి లాగే ప్రయత్నం చేశారు. అడ్డుకోవడానికి వెళితే ఓ సీఐ నా మీద జీపు ఎక్కించారు. చూడు నెలలపాటు మంచానికి పరిమితం అవ్వాల్సి వచ్చింది. పోలీసులు నా మీద హత్యాయత్నం కేసు పెట్టారు. వైసీపీ వాళ్లు నా మీద మొత్తం 7 కేసులు పెట్టించారు.

మా వ్యాపారాలనూ దెబ్బ తీసే కుట్ర

మా గ్రానైట్‌ ఫ్యాక్టరీలకు అనవసర జరిమానాలు విధించి ఇబ్బంది పెట్టారు. క్వారీ పక్కనున్న మా స్థలాన్ని వైసీపీ నాయకులు ఆక్రమించుకుని దౌర్జన్యం చేశారు. అత్తా మామసహా మా ఆయన లేకున్నా నేను ధైర్యంగా ఎదుర్కొంటున్నాను.

కాపు భవన స్థలాన్ని ఆక్రమించే ప్రయత్నం

టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చిత్తూరు బైపాస్‌లో కాపు భవన నిర్మాణానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారు. వైసీపీ వచ్చాక అక్కడ భవన నిర్మాణాన్ని నిర్వించకపోగా, వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు ఆ స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. కాపు నాయకులమంతా వెళ్లి అడ్డుకున్నాం.

మాతో చీటలకు తెచ్చేందుకే మరో విగ్రహం

దివంగత సత్యప్రభ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాగయ్య కళాక్షేత్రం వద్ద శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేశాం. మాతో చీటలు తెచ్చేందుకు గంగినేని చెరువు వద్ద వైసీపీ నాయకులు మరో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

విజయానందరెడ్డితో మళ్లీ రౌడీయిజం

వైసీపీ తరఫున పోటీ చేస్తున్న విజయానందరెడ్డి స్మగ్లర్‌. ఆయనను గెలిపిస్తే చిత్తూరులో రౌడీ రాజకీయం పెరుగుతుంది. నియోజకవర్గ ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి సైకిల్‌ గుర్తుకు ఓటేసి టీడీపీని గెలిపించండి. చిత్తూరు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణం ఉండాలన్నా, అభివృద్ధి పనులు జరగాలన్నా అందరి తో కలిసిపోయే గురజాల జగన్మోహన్‌ను ఓట్లేసి మెజారిటీతో గెలిపించాలి.

విజయానందరెడ్డికి ఓటేస్తే చిత్తూరులో రౌడీ రాజ్యం

దళిత నేత పున్నాక సురేష్‌



మాట్లాడుతున్న దళిత నేత పున్నాక సురేష్‌

తిరుపతి(విశ్వవిద్యాలయాలు), మే 3: విజయానందరెడ్డికి ఓటు వేస్తే చిత్తూరులో రౌడీ రాజ్యం వస్తుందని దళిత సంఘం నేత పున్నాక సురేష్‌ పేర్కొన్నారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు అనుచరులు దాడి చేయడం బాధాకరమన్నారు. దీనిని దళిత సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి రౌడీయిజాన్ని చరమగీతం పాడాలంటే ఓటు ద్వారా విజయానందరెడ్డిని ఇంటికి సాగనంపాలని సురేష్‌ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు వెంకట్రావ్‌, వెంకటేష్‌, రవి, ప్రసాద్‌, దనరాజ్‌, సునీల్‌, మోహన తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి రాజీనామా చేసిన ఎంపీటీసీ

రేపు గాలి భాను సమక్షంలో టీడీపీలో చేరిక



లక్ష్మీపతిరాజు

విజయపురం, మే 3: వైసీపీ రైతు విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రీహరిపురం ఎంపీటీసీ లక్ష్మీపతిరాజు శుక్రవారం వైసీపీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీని బలోపేతం చేస్తూ పార్టీని ముందుకు నడిపించానని, పార్టీలో తగిన గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలుమార్లు సీఎం జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా, సరైన స్పందన రాక పోవడంతో పార్టీకి రాజీనామా చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. మంత్రి రోజాను రెండుసార్లు ఎమ్మెల్యే గెలుపుకోసం తానెంతో కృషి చేసే మా వ్యాపార లావాదేవీలకు అడ్డుపడతామేనని పార్టీకి దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం గాలి భానుప్రకాశ్‌ సమక్షంలో జంబాడ సమీపంలోని నెహ్రూనగర్‌లో తమ అనుచరులతో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు.

'టీడీపీ వెంటే మేమంతా నడుస్తాం'



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చంద్రప్రకాష్‌, సప్తగిరి ప్రసాద్‌ తదితరులు

చిత్తూరు రూరల్‌, మే 3: టీడీపీ వెంటే తామంతా అని చిత్తూరు రూరల్‌ మండలం లోని తుమ్మింద, తొప్పాటిపల్లి, పెద్దిశెట్టిపల్లి పంచాయతీ గ్రామాల ప్రజలు స్పష్టం చేశారు. శుక్రవారం మండలంలో టీడీపీ సీనియర్‌ నాయకుడు చంద్రప్రకాష్‌ ఆధ్వర్యంలో పైగ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలు నీరాజనం పలికారు. తాముందరం టీడీపీతోనేనని తెలిపారు. అనంతరం ఇంటింటా ప్రచార కార్యక్రమం నిర్వహించి సూపర్‌ సిక్స్‌ పథకాలను వివరించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్‌, జిల్లా కార్యదర్శి జయచంద్రనాయుడు, టీడీపీ నాయకులు శశికర్‌బాబు, మోహన్‌రాజ్‌, రఘు, సురేష్‌, మునిరత్నం, కాశి, చంద్ర, రాజేంద్రన్‌, రామ్మూర్తి, సురేష్‌, జనసేన నాయకులు బాబు, కుమార్‌, కందస్వామి, రాజ, కాటమరాజు తదితరులు పాల్గొన్నారు.

దౌర్జన్యంగా పశువుల షెడ్డును పీకేశారు!

- వెదురుకుప్పం పోలీసులకు ఫిర్యాదు

వెదురుకుప్పం, ఏప్రిల్‌ 3: పశువుల షెడ్డు నిర్మాణం జరుగుతుండగా కొందరు దౌర్జన్యంగా షెడ్డు నిర్మాణ సామగ్రిని పీకేశారని శుక్రవారం తెల్లగుండ్లపల్లెకు చెందిన వి.చొక్కలింగారెడ్డి కుమారుడు వి.పార్థసారథిరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తెల్లగుండ్లపల్లెకు చెందిన పార్థసారథిరెడ్డి తన స్థలంలో పశువుల కోసం శుక్రవారం షెడ్డు నిర్మాణం చేస్తుండగా అదే గ్రామానికి చెందిన పి.గంగిరెడ్డి, పి.జ్ఞానప్రకాష్‌, కె.హేమాద్రి, పి.చిట్టిబాబు, కె.గుణశేఖర్‌, పి.విజయచంద్రారెడ్డి, పి.బాలిరెడ్డి దౌర్జన్యంగా తమ స్థలంలోకి వచ్చి తనను దుర్భాషలాడి బెదిరింపులకు పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పశువుల నిర్మాణం షెడ్డును కూల్చేశారన్నారు. వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.